సాక్షి 24|7
మంచిర్యాల
సోమవారం 28-8-2017

ఎల్లంపల్లికి వరద ఉధృతి

- 145.55 మీటర్లకు చేరిన నీటిమట్టం
- 13 టీఎంసీల నిల్వ సామర్థ్యం



నీటితో కళకళలాడుతున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు

- వివరాలు 16లో

పక్కా ప్లాన్

- ఆన్‌లైన్ పహాణీలో ఎమ్మెల్యే తండ్రి పేరు పథకం ప్రకారమేనా?
- ఆధార్‌కార్డునే మార్చిన రెవెన్యూ అధికారులు
- ఇందులో ఎవరికి ఎంత లాభం..?
- పహాణీల్లో పేర్ల మార్పుకు సామాన్యులకు ఎన్నో ఇక్కట్లు
- మరి ఎమ్మెల్యే తండ్రి పేరిట ఎలా మారింది
- ఎమ్మెల్యేను ఇరికించేందుకే కుట్ర పన్నారా..?
- పూర్తి విచారణ చేపడితేనే అసలు దోషుల బండారం బట్టబయలు



అక్రమాలకు కేంద్రంగా మారిన 324 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమి



ఆన్‌లైన్ పహాణీల్లోకి ఇతర వ్యక్తులను చేర్చిన సంఘటనపై మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్ విచారణ(ఫైల్)

సాక్షి, మంచిర్యాల/మంచిర్యాలటౌన్: సామాన్యులకు పహాణీల్లో పేర్ల మార్పు చేయాలంటే రోజుల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. అసలు మనిషే బతికి లేని వారి పేరును ఎలా చేర్చారు.. ఎందుకు చేర్చారు. ఇప్పుడు జిల్లా ప్రజల్లో ఇదే చర్చ కొనసాగుతోంది. భూవివాదాలకు కేంద్రంగా మారిన మంచిర్యాలలో భూమాయలు ఏవిధంగా జరుగుతున్నాయి, ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర ఏ మేరకు ఉంటుందనేది చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తండ్రి నడిపెల్లి లక్ష్మణ్‌రావు 2003లో మృతిచెందగా ఆయన పేరున 2012లో అదే ఇంటిపేరు కలిగిన నడిపెల్లి లక్ష్మీకాంతారావుకు చెందిన ఆధార్‌కార్డు నంబరును ఉపయోగించి ఆన్‌లైన్ పహాణీల్లో పేరు ఎవరు ఎక్కించారు. మంచిర్యాల పట్టణంలోని 324 సర్వే నంబరులో 57.04 ఎకరాలు, పాతమంచిర్యాల శివారులో 97/అలో 7 గుంటల భూమిని చనిపోయిన లక్ష్మణ్‌రావు పేరిట 2012లో పహాణీలోకి ఎక్కింది. ఇది ఏదో అనుకోకుండా జరిగిన తప్పుగానే ఎమ్మెల్యే వివరణ ఇచ్చారు. లేదంటే రెవెన్యూ అధికారులు - మిగతా 2లో

జీఎస్టీ భారం

- ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న రూ.వెయ్యి కోట్ల పనులు
- కొనసాగుతున్న రోడ్లు, వంతెన, భవన నిర్మాణాలు
- వీటిపై పడనున్న జీఎస్టీ భారం రూ.27 కోట్లు
- మిగులు పనుల ఆధారంగా నివేదిక సిద్ధం చేసిన ఆర్అండ్ బీ



జోడేఘాట్ రోడ్డు పనులు (ఫైల్)

నిర్మాణంలోని రోడ్లపై జీఎస్టీ భారం ఇలా..

జిల్లా	అదనపు భారం
ఆదిలాబాద్	రూ.6.90 కోట్లు
నిర్మల్	రూ.5.25 కోట్లు
మంచిర్యాల	రూ.5.61 కోట్లు
కుమురం భీం	రూ.9.49 కోట్లు

సాక్షి, ఆదిలాబాద్: నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) భారం భారీగానే పడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన పనులపై సుమారు రూ.27కోట్ల అదనపు భారం 2లో

9లోగా రైతు కమిటీలు

2లో

7లో మినీ FOCUS

పొట్టేలు @ 3,200



గొర్రె చెవికి ట్యాగ్

మోటారు సైకిల్‌పై పొట్టేలును తీసుకెళ్తున్న దృశ్యం

లబ్ధిదారుడు : గొర్రె పొట్టేలు ఉంది తీసుకుంటావా.
దళారీ(ఫోన్‌లో) : ఎంతకు ఇస్తావు.
లబ్ధిదారుడు : రూ.4వేలు
దళారీ : సబ్సిడీ గొర్రె కదా.. నీకు రూ.2వేలకు ఇచ్చారు. ఇంకో వెయ్యి రూపాయలు(మొత్తం 3వేలు) ఇస్తాను. ఇచ్చేయ్.
లబ్ధిదారుడు : అలా కాదు. లాస్ట్ రూ.3,500కు ఇస్తాను తీసుకుంటావా.
దళారీ : లాస్ట్‌కి రూ.3,200కు ఇచ్చేలా ఉంటే చెప్పు తీసుకుంటాను.
లబ్ధిదారుడు : సరే.. వచ్చి తీసుకపో..

ఇదీ.. బెల్లంపల్లి శివారు ప్రాంతం భీమినికి వెళ్లే దారిలో దళారీ, లబ్ధిదారుడి మధ్య సాగిన ఫోన్ సంభాషణ. మోటార్‌సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు తెచ్చిన పొట్టేలుకు ట్యాగ్ ఉండడం గమనించి 'సాక్షి' ఫొటోలు తీయగా వారు అక్కడి నుంచి జారుకున్నారు.

సబ్సిడీ గొర్రె కోతకే..!

- వందలాది గొర్రెలు స్వాహా
- విక్రయిస్తున్న లబ్ధిదారులు
- నిరంతర పర్యవేక్షణ కరువు
- మొక్కుబడిగా గొర్రెల పంపిణీ పథకం

జిల్లాలో గొర్రెల పంపిణీ

నియోజకవర్గం	యూనిట్లు
బెల్లంపల్లి	468
చెన్నూర్	389
మంచిర్యాల	284
మొత్తం	1141

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం అభాసుపాలవుతోంది. పొట్టేలు మెడపై కత్తి వేటు పడుతోంది. గొల్లకుర్మలకు ఆర్థిక చేయూత అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేస్తోంది. ఒక్కొక్కరికి ఒక్కో యూనిట్ 20 గొర్రెలు, ఒక పొట్టేలును అందిస్తోంది. జిల్లాలో ఇప్పటివరకు 1141 యూనిట్లు (22,820 గొర్రెలు, 1141 గొర్రెలు) పంపిణీ చేసింది. వీటిలో ఇప్పటివరకు అనారోగ్యంతో 70 వరకు గొర్రెలు మృత్యువాతపడగా.. మరో 600 నుంచి 700 గొర్రెలను కొందరు లబ్ధిదారులు దళారులకు - మిగతా 2లో

మంచిర్యాల | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

పక్కా ప్లాన్

▶మొదటిపేజీ తరువాయి

కావాలని చేశారని, ఇందులో రాజకీయ కుట్ర ఉందని కూడా పలుమార్లు ఎమ్మెల్యే చెబుతూ వస్తున్నారు. కానీ చనిపోయిన వ్యక్తికి సంబంధించిన పేరును ఆన్‌లైన్ పహాణీల్లో ఎక్కించాలంటే దరఖాస్తుతోపాటు గుర్తింపు కోసం ఆధార్‌కార్డు, ప్రొసీడింగ్ నంబరు తప్పనిసరిగా ఉండాలి. వీఆర్వో నుంచి ఆర్ఐ, ఉపతహసీల్దార్, తహసీల్దార్ ఇలా ప్రతి ఒక్కరూ పూర్తి పరిశీలన చేసిన అనంతరమే ఆన్‌లైన్ పహాణీలో పేరు ఎక్కించేందుకు అవకాశం ఉంటుంది. మరి వీటిని సృష్టించింది ఎవరూ... ఇందుకు అసలైన కారకులు ఎవరూ.. ఎమ్మెల్యే సీసీఎల్ కార్యదర్శికి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా, విచారణ ఎందుకు ముందుకు సాగడం లేదనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యేను రాజకీయంగా దెబ్బతీసేందుకు జరిగిన కుట్రనే అని ఆ పార్టీకి చెందిన నాయకులు విశ్వసిస్తున్నారు. మరి ఇందుకు కారకులైన వారిని కనిపెట్టడంలో ఎందుకు జాప్యం జరుగుతోందనే దానిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

సీఎం పేషికి చేరినా గుర్తించలేదా..!

సర్వే నంబర్ 324 వివాదం సీఎం పేషికి చేరడం, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరిగి ఏడాదైంది. మరి ఈ విచారణలో 324 సర్వే నంబరులో ఎమ్మెల్యే తండ్రి పేరిట 57.04 ఎకరాల భూమి ఉందన్న విషయాన్ని ఎందుకు గుర్తించలేదు. గుర్తించినా గోప్యంగా ఉంచారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మంచిర్యాలలోని ప్రభుత్వ భూములు పలువురు రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయి. 324 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమి 117.04 ఎకరాలు ఉంది. ఏసీసీ సిమెంట్ కంపెనీకి 60 ఎకరాలు ఇవ్వగా మిగిలిన ఉన్న 57.04 ఎకరాల భూమిలో నుంచి 34.15 ఎకరాలను ఎనిమిది మందికి అసైన్డ్ చేశారు. ఇంకా మిగిలిన 22.29 ఎకరాల భూమి ఖాళీగా ఉంది. ఈ భూమిని అధికార పార్టీకి చెందిన కొందరు అసైన్డ్ చేసిన భూమిని తక్కువ ధరకు బినామీ పేర్ల మీద కొనుగోలు చేసి, దాని పక్కనే ఖాళీగా ఉన్న మిగతా ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేసి అమ్మేశారు. అధికార పార్టీకే చెందిన ఓ నాయకుడి భూఆక్రమణపై ఏడాదిన్నర క్రితమే ముఖ్యమంత్రి పేషీ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఎం పేషీ అధికారులు రెవెన్యూ అధికారులను సర్వే చేసి నివేదిక పంపించాలని ఆదేశించారు. అప్పుడు అక్రమంగా చేతులు మారిన 324 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిని అప్పటి ఆర్డీవో ఆయేషా మస్రత్ ఖానం సర్వే చేయించి, దాదాపు 22 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని హద్దులు కూడా పెట్టారు. మిగతా చేతులు మారిన అసైన్డ్ భూమిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేశారు. 324 సర్వేకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు సైతం విజిలెన్స్ అధికారుల వద్దనే పరిశీలనలో ఉంచారు. మరి సీఎం పేషీ నుంచి వచ్చిన ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం, విజిలెన్స్ అధికారులు 324 సర్వే నంబరుపై విచారణ చేపట్టినా, 2012లో ఎమ్మెల్యే తండ్రి పేరిట, అది తప్పుడు ఆధార్ కార్డు నంబరుతో ఆన్‌లైన్ పహాణీల్లో 57.04 ఎకరాలు నమోదైన విషయాన్ని ఎందుకు గుర్తించలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

చర్యలు తీసుకోరా..?

ఇటీవల మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌కు పెద్ద మొత్తంలో నజరానా ఇస్తామని ఆశ చూపి 324 సర్వే నంబరులో మేకల నర్సయ్య, సురవల్లి లింగయ్య, మేరుగు సారయ్య పేర్ల మీదకు రూ.కోట్ల విలువైన 11.20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆన్‌లైన్ పహాణీలోని రికార్డుల్లోకి మార్చిన సంఘటన బయటపడింది. అక్రమంగా ఆన్‌లైన్‌లో రికార్డులనే మార్చడంలో రెవెన్యూ సిబ్బంది హస్తంతో పాటు, భూమాఫియా హస్తం ఉన్నట్లుగా తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్ స్వయంగా తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేసి, కంప్యూటర్ ఆపరేటర్‌తోపాటు నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించారు. అప్పుడే 324 సర్వే నంబరులో ఇతర వ్యక్తుల పేర్లు పహాణీలోకి ఎలా వచ్చాయనే దానిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఉంటే, ఎమ్మెల్యే తండ్రి పేరు నమోదు విషయంలో ఎవరు బాధ్యులో తెలిసి ఉండేది. కాని రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనో, భూమాఫియాకు వత్తాసు పలకడం కోసమో ఇప్పటి వరకు ఇందుకు కారకులైనా రెవెన్యూ సిబ్బందిపై చర్యలను తీసుకోవడం లేదు.

9లోగా రైతు కమిటీలు

- ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- జిల్లా, మండల స్థాయిలలో 24మంది..
- గ్రామస్థాయిలో 15మందితో కమిటీ
- మంత్రులకు బాధ్యతల అప్పగింత
- ఆదిలాబాద్, కుమురంభీంకు రామన్న
- నిర్మల్, మంచిర్యాలకు ఐకేరెడ్డి
- నోడల్ అధికారులుగా కలెక్టర్లు

సాక్షి, ఆదిలాబాద్: రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో రైతు సమన్వయ కమిటీలను సెప్టెంబర్ 9లోగా ఏర్పాటు చేయాలని సూచించింది. 42 మందితో రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ, జిల్లా మండల స్థాయిలలో 24 మంది, 15మందితో గ్రామ సమన్వయ కమిటీ ఏర్పాటుకు ఆదేశించింది.

మంత్రులకే బాధ్యత..

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు రెండు జిల్లాలకు ఒక మంత్రిని ఇన్‌చార్జిగా నియమిస్తూ కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాలకు మంత్రి రామన్న, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలను నియమించారు. సెప్టెంబర్ 9లోగా మంత్రులు రైతు సమన్వయ కమిటీల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీలో వ్యవసాయశాఖను నియమించారు. జిల్లాల్లో నోడల్ అధికారులుగా కలెక్టర్లు వ్యవహరించనున్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా ఈ కమిటీల ఏర్పాటు జరగనుంది.

భూ రికార్డుల ప్రక్షాళన కోసం..

వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి ప్రభుత్వం రైతులకు పెట్టుబడి పథకాన్ని అమలు చేయనుంది. ఖరీఫ్‌నకు ముందే మేలో వ్యవసాయశాఖ ఏవో, గ్రామ సమన్వయ కమిటీ సంతకం చేసిన వారికే రైతు పెట్టుబడి పథకం వర్తించనుంది. ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రభుత్వం అందజేయనుంది. అర్హులు లబ్ధి పొందాలంటే భూ రికార్డుల ప్రక్షాళన తక్షణ అవసరమని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భూ రికార్డుల పక్షాళనకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సమన్వయ కమిటీల ఏర్పాటు తర్వాత సెప్టెంబర్ 15నుంచి డిసెంబర్ 15వరకు పూర్తి స్థాయిలో భూ రికార్డుల ప్రక్షాళన జరగనుంది. మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. దీంతో రైతు కమిటీల ఏర్పాటు ప్రాధాన్యతను సంతరించుకుంది.

31న హైదరాబాద్‌లో సమావేశం

ఈ నెల 31న హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. దీంట్లో విధి విధానాలను ప్రకటించే అవకాశం ఉంది. జిల్లాల్లోని వ్యవసాయ ఏవోల నుంచి మొదలుకుంటే పైఅధికారుల వరకు అందరూ ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

జిల్లా	మండలాల సంఖ్య	గ్రామాల సంఖ్య
ఆదిలాబాద్	18	508
నిర్మల్	19	420
మంచిర్యాల	18	382
కుమురం భీం	15	431

సబ్సిడీ గొర్రె కోతకే..!

▶మొదటిపేజీ తరువాయి

కోతకు విక్రయించినట్లు తెలుస్తోంది. శనివారం వచ్చిందంటే చాలు కొందరు మాంసం విక్రయ వ్యాపారులు గ్రామాల్లో తిరుగుతూ సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలను కొనుగోలు చేస్తున్నారు. ఆదివారం మాంసం విక్రయాలు ఎక్కువగా ఉంటుండడం.. సబ్సిడీ గొర్రెలు తక్కువ ధరకు లభించడంతో వాటిపై మొగ్గు చూపుతున్నారు. జిల్లాకు కేటాయించిన మహారాష్ట్రలోని పలు జిల్లాల గొర్రెలు ఇక్కడి వాతావరణానికి అలవాటు పడక అనారోగ్యానికి గురవుతున్నాయి. పశువైద్యులను సంప్రదిస్తే వాటిని విక్రయించండి అని సలహా ఇస్తున్నట్లు పలువురు లబ్ధిదారులు పేర్కొంటున్నారు. దీంతో లబ్ధిదారులు విక్రయిస్తుండడంతో కోతకు వెళ్తున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో యూనిట్లకు యూనిట్లే మాయం అయ్యాయి. సబ్సిడీపై గొర్రె రూ.2 వేల వరకు లభిస్తుండగా.. రూ.3 వేలకు విక్రయిస్తున్నారు. అనారోగ్యం, మేత కోసం గడ్డి విత్తనాలు అందక తప్పడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

పర్యవేక్షణ కరువు

గొర్రెల పెంపకం ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందడంపై అధికారులు పర్యవేక్షించాలి. కానీ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించకపోవడంతో గొర్రెల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో అధికారులు లబ్ధిదారులను కలుస్తూ పథకం ఉద్దేశం, గొర్రెల పెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలు, ఇతరులకు విక్రయిస్తే ఎదురయ్యే నష్టాలు వివరించాలి. సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలు విక్రయించినా.. కొనుగోలు చేసినా కేసులు నమోదు చేస్తామని, సొసైటీలు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేసిన దాఖలాలు లేవు. గ్రామాలకు వెళ్లి గొర్రెల ఎదుగుదల, ఆరోగ్యాన్ని పరిశీలించాల్సి ఉంది. గొర్రెల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉండగా ఇవేవీ అమలు కావడం లేదు. కొందరు దళారులు గ్రామాల్లో తిరుగుతూ సబ్సిడీ గొర్రెల లబ్ధిదారులకు వారి ఫోన్ నంబర్లు ఇస్తున్నారు. అమ్మాలనుకుంటే ఫోన్‌చేయండి, వచ్చి తీసుకెళ్తాం అంటూ చెబుతున్నారు. సబ్సిడీ గొర్రెల గుర్తింపు కోసం ట్యాగ్‌లను వేస్తున్నా అమ్మకాలు మాత్రం ఆగడంలేదు.

నిబంధనలు ఇలా..

లబ్ధిదారుడు గొర్రెలను విక్రయిస్తే సంబంధిత గొర్లకాపరుల సంఘం సభ్యులు గుర్తించి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించాలి. లేదంటే సంఘం సభ్యులందరినీ భాద్యులుగా చేస్తూ సంఘం గుర్తింపును రద్దు చేస్తారు. గొర్రెలను విక్రయించిన వారితోపాటు కొనుగోలు చేసిన వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుంది. అనంతరం వారిని మరో విడతలో గొర్రెలు పొందేందుకు అనర్హులుగా ప్రకటిస్తారు. గొర్రెలను విక్రయించిన వ్యక్తుల సబ్సిడీని రద్దు చేసి సొమ్మును తిరిగి వసూలు చేస్తారు.

గొర్రెలు అమ్మితే చర్యలు..



జిల్లాలో లబ్ధిదారులకు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసిన గొర్రెలు అమ్మితే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటాం. ఆర్థికంగా బలోపేతం కావడం, ఉపాధి పొందేందుకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేశాం. అనారోగ్యానికి గురైతే వైద్యం పరీక్షలు చేసి వ్యాధి నిరోధక టీకాలు వేస్తాం. గొర్రెలు అమ్మినట్లు ఇప్పటివరకు మా దృష్టికి రాలేదు.

– శంకర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

మొదటి విడత 5,833 యూనిట్లు

జిల్లాలో 183 సొసైటీలకు గొర్రెల యూనిట్ల మంజూరుకు గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొత్తం 11,619 యూనిట్లు కేటాయించారు. మొదటి విడతగా ఈ ఏడాది 5,833 యూనిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇప్పటివరకు జిల్లాలోని 18 మండలాల్లో 1,141 యూనిట్లు పంపిణీ చేశారు. నెన్నెలలో 77 యూనిట్లు, బెల్లంపల్లిలో 98, కాసిపేటలో 118, తాండూర్‌లో 98, భీమినిలో 47, కన్నెపెల్లిలో 30, మందమర్రిలో 43, భీమారంలో 83, జైపూర్‌లో 89, చెన్నూర్‌లో 88, వేమనపల్లిలో 88, కోటపల్లిలో 70, జన్నారంలో 167, లక్షెట్టిపేటలో 56, నస్పూర్‌లో 10, హాజీపూర్‌లో 51 యూనిట్లు పంపిణీ చేశారు. అధికారులు సమగ్ర విచారణ చేపడితే ఇప్పటివరకు పంపిణీ చేసిన గొర్రెల్లో ఎన్ని ఉన్నాయి, ఎన్ని విక్రయించారనే వివరాలు బయటపడే అవకాశం ఉంది.

జీఎస్టీ భారం

▶మొదటిపేజీ తరువాయి

పడుతుందని అధికారులు అంచనా వేశారు. కొత్త, పాత రోడ్ల పరంగా మిగిలిన పనులు(బ్యాలెన్స్ వర్క్) ఆధారంగా అధికారులు రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే కంకర, ఇనుము, ఇసుక, సిమెంట్, తారు ధరలు, వాటిపై పడే పన్ను భారాన్ని జిల్లాల వారీగా అంచనా వేశారు. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రభుత్వ నిర్మాణ పనుల్లో జీఎస్టీ భారంపై త్వరలో కేంద్రానికి నివేదించనున్న నేపథ్యంలో ఈ అంచనాలు వేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో రూ.వెయ్యికోట్ల పనులు..

ఉమ్మడి జిల్లాలో రహదారులు, భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) ఆధ్వర్యంలో ప్రస్తుతం రూ.వెయ్యి కోట్లతో వివిధ పనులు చేపట్టారు. రోడ్లు, వంతెనల పనులు అధికంగా కొనసాగుతుండగా, కొన్ని భవన నిర్మాణ పనులూ ఉన్నాయి. జీఎస్టీ జూలై 1నుంచి అమలు కాగా, అప్పటి వరకు పూర్తయిన పనులు కాకుండా, మిగిలిన రోడ్డు, వంతెన, భవనాల పనుల నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ ఆధారంగా వ్యయం అంచనాపై పడే పన్ను భారాన్ని అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. ఇదివరకు వ్యాట్ అమలులో 5శాతం పన్ను విధించేవారు. జీఎస్టీ అమలు తర్వాత ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కింద అన్ని మెటీరియళ్లపై 12శాతం పన్ను పడుతోంది.

జిల్లాలో పురోగతిలో పనులు..

ఉమ్మడి జిల్లాలో ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో పలు రోడ్లు, వంతెనల పనులు పురోగతిలో ఉన్నాయి. అన్ని జిల్లాల్లో మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులు కొనసాగుతున్నాయి. నిర్మల్ జిల్లాలో లోకేశ్వరం మండలం పంచగుడి నుంచి నిజామాబాద్ జిల్లా నందిపేట్ వరకు గోదావరి నదిపై రూ.108 కోట్లతో రోడ్డు, వంతెనల నిర్మాణం జరుగుతోంది. రూ.30కోట్లతో నిర్మల్ పట్టణంలోని పాత ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణ పనులు మొదలు కానున్నాయి. బాసర నుంచి లక్సెట్టిపేట్ వరకు రూ.16.73 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో తాండూర్ నుంచి భీమినికి రూ.28 కోట్లతో బ్యాలెన్స్ వర్క్ పురోగతిలో ఉంది. చెన్నూర్ నుంచి పావనూర్‌కు రూ.25.51 కోట్లతో పనులు పురోగతిలో ఉన్నాయి. కుమురం భీం జిల్లాలో ఆసిఫాబాద్ నుంచి తిర్యాణి వయా చింతకుంట మీదుగా సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు విస్తరణ పనులు రూ.33కోట్లు, హట్టి రోడ్డు విస్తరణ పనులు రూ.10.94 కోట్లతో చేపట్టారు. ఆదిలాబాద్‌లో పాత ఎన్‌హెచ్ 7విస్తరణ పనులు రూ.13 కోట్లతో పురోగతిలో ఉన్నాయి. ఆదిలాబాద్ నుంచి అంతర్రాష్ట్ర రహదారి మహారాష్ట్రలోని తళాయి గూడ వరకు రెండు ప్యాకేజీల్లో రూ.13కోట్లు, రూ.14 కోట్లతో పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న పనులపై పాత పన్ను ఆధారంగానే జీఎస్టీలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది.

ప్రభుత్వానికి నివేదించాం

ఉమ్మడి జిల్లాలో నిర్మాణ సామగ్రిపై పడే జీఎస్టీ భారాన్ని జిల్లాల వారీగా తయారు చేశాం. ఆ నివేదిక ప్రభుత్వానికి పంపాం. కొత్త పనులతోపాటు పాత పనుల్లో పురోగతిలోని వాటిని అంచనాలోకి తీసుకున్నాం.

– నజీర్ అహ్మద్, ఎస్ఈ, ఆర్అండ్‌బీ, ఆదిలాబాద్

కడెం ప్రాజెక్టుపై షూటింగ్ సందడి


ఉట్నూర్‌రూరల్: పాట చిత్రీకరణ ప్రారంభిస్తున్న సర్పంచ్ తిరుపతి


కడెం: బతుకమ్మను ఎత్తుకొని వస్తున్న నటీనటులు

బతుకమ్మ పాట చిత్రీకరణ ప్రారంభం

కడెం(ఖానాపూర్): తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా ఆదివారం కడెం ప్రాజెక్టుపై బతుకమ్మ పాట చిత్రీకరణ చేశారు. రాబోయో బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని జగిత్యాల జిల్లాకు చెందిన 'జాబిల్లి కోసం ఆకాశమల్లె' 'అనుకోకుండా ఏం జరిగింది' చిత్రాల డైరెక్టర్ రాజ్‌నరేంద్ర ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్‌లో చిత్రీకరణ ప్రారంభించారు. చిత్రీకరణలో మరికొన్ని సన్నివేశాలు ఆదవారం ప్రాజెక్టు వద్ద చిత్రీకరించారు. రాబోయో బతుకమ్మ పండుగకు పది రోజుల ముందుగా ఈ పాటను విడుదల చేసేందుకు పల్లె ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ బతుకమ్మ పాటకు నిర్మాత గుగిల్ల రాంబాబు, రచన పొద్దుపొడుపు శంకర్, సంగీతం కమల్, సింగర్స్ తేలు విజయ, శంకర్ బాబులతో రూపొందుతున్నట్లు వారు తెలిపారు. ఈపాట చిత్రీకరణలో పాల్గొన్న నటీ నటులు హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాకు చెందిన వారిని, మరికొన్ని సన్నివేశాలను జగిత్యాల జిల్లాలో చిత్రీకరించనున్నట్లు వారు తెలిపారు.

లక్కారంలో పాట చిత్రీకరణ

ఉట్నూర్‌రూరల్(ఖానాపూర్): శ్రీనిజ శ్రీనిధి ఆధ్వర్యంలో రూపొందిస్తున్న బతకమ్మ పాట చిత్రీకరణ ఆదివారం మండలంలోని లక్కారం హనుమాన్ మందిరం ఆవరణలో సర్పంచ్ మర్సుకోల తిరుపతి క్లాప్‌కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతకమ్మ ఆటపాటలకు మారుమూల గ్రామాలే ఆదర్శమని అన్నారు. బతకమ్మ పండుగ సమీపిస్తుండటంతో ఈ పాటను రూపొందించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఈ పాటకు డైరెక్టర్‌గా ఆశిక్, కొరియోగ్రాఫర్‌గా ప్రశాంత్, గాయకులుగా రాపెల్లి రవికిరణ్, సుష్మ, రాజమణి, పూజల ఆధ్వర్యంలో పాట, చిత్రీకరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలోతాటికొండ సుష్మ, సరస్వతి, శ్రీను, జైకిలన్, గొల్లపల్లి శ్రీనివాస్, కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య


సునీల్ (ఫైల్)


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నార్నూర్(ఆసిఫాబాద్): మండల కేంద్రంలోని మైనార్టీ వార్డుకు చెందిన చౌహాన్ సునీల్ (14) విద్యార్థి ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దాదారావు తెలిపారు. మండల కేంద్రంలోని అదర్శ పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న సునీల్ ఆరునెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఆస్పత్రిలో వైద్యం చేయించినా తగ్గలేదని విద్యార్థి తండ్రి చౌహాన్ హన్మండ్లు తెలిపారు. ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వైద్యం కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. హన్మండ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

పులి దాడిలో ఆవు మృతి

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు


మృతి చెందిన ఆవు

దహెగాం(సిర్పూర్): మండలంలోని గిరవెల్లి గ్రామంలో ఎల్కరి సంజీవ్ అనే రైతుకు చెందిన ఆవు ఆదివారం మేత కోసం అడవికి వెళ్లగా పులి దాడి చేయడంతో మృతి చెందిందని బాధిత రైతు ఆదివారం తెలిపారు. ఆవుపై పులి దాడి చేయడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. పులి దాడి చేసిన విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో రెబ్బెన అటవీ రేంజ్ అధికారి రాజేంద్రప్రసాద్, పులుల సంరక్షణ అధికారి జోగు ఎల్లంబాతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆవుకు పంచనామ నిర్వహించారు. ఆవు యాజమానికి అటవీశాఖ ఆధ్వర్యంలో పరిహారం అందిస్తామన్నారు. పులికి గ్రామీణులు ఎలాంటి హాని కలిగించవద్దని సూచించారు.

దేశీదారు పట్టివేత


స్వాధీనం చేసుకున్న దేశీదారు, బైక్

జైనథ్(ఆదిలాబాద్): మండలంలోని పూసాయి గ్రామం వద్ద 44వ నంబరు జాతీయ రహదారిపై సుజుకి వాహనంపై అక్రమంగా తరలిస్తున్న దేశీదారును ఎక్సైజ్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాజేష్ కుమార్ తెలిపారు. మహారాష్ట్రలోని బోరి నుంచి అలిషెట్టి అభిలాష్ తన సుజుకి బైక్‌పై ఆదిలాబాద్ మండలం భీంసరికి నాలుగు పెట్టెల్లో దేశీదారు తరలిస్తున్నాడు. ముందస్తు సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు మాటువేయగా తమను గమనించిన అభిలాష్ బైక్, దేశీదారు పెట్టెలను వదిలి పరారయ్యాడు. ఈ మేరకు బైక్, దేశీదారు పెట్టెలను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు నరేష్, ప్రకాష్, కార్తీక్, విఠల్, తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

- బైక్ స్వాధీనం, ఎనిమిది మందిపై కేసు


నిందితులతో పోలీసులు, సిబ్బంది

భీమిని(బెల్లంపల్లి): నెన్నెల మండలం కోనంపేట, పెద్దలం బాడితండా గ్రామాల్లోని గుడుంబా తయారీ కేంద్రాలపై ఆదివారం పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది దాడులు చేసి ఎనిమిదిమందిపై కేసులు నమోదు చేసినట్లు నెన్నెల ఎస్సై చందర్ తెలిపారు. కోనంపేటకు చెందిన జయమ్మ, ఈసమ్మ, రాజారాం, చీకటిఅక్క, లంబాడితండాకు చెందిన భాస్కర్, శ్రీను, విమలాబాయి, నెన్నెలకు చెందిన ఇందారపు కిష్టయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నాటుసారా తయారీని ఉపేక్షించేది లేదని ఇకపైన వరుస దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో చెన్నూర్ ఎక్సైజ్ ఎస్సై కిషోర్, పోలీసులు పాల్గొన్నారు.

అస్వస్థతతో ఆరు గొర్రెలు మృతి

భీమారం(చెన్నూర్): భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన ఆరు గొర్రెలు శనివారం రాత్రి అస్వస్థతకు గురై మృతి చెందాయి. ఎల్పుల మల్లేశ్‌కు చెందిన 5 గొర్రెలు, ఆవుల ఆయిలయ్యకు చెందిన ఒక పొట్టేలు గత వారం రోజులుగా అస్వస్థతకు గురికాగా వాటికి చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాయి.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

చింతలమానెపల్లి(సిర్పూర్): డబ్బా గ్రామపంచాయతీ పరిధిలోని దరంపెల్లి గ్రామానికి చెందిన దోని లక్ష్మణ్(32) ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. కుటుంబ కలహాల నేపథ్యంలో లక్ష్మణ్ మద్యానికి బానిసయ్యాడు. ఇరవైరోజుల క్రితం పుట్టింటికి వెళ్లిన భార్య శనివారం తిరిగి ఇంటికి రావడంతో ఇరువురి మధ్య గొడవలు తీవ్రమయ్యాయి. దీంతో మనస్తాపానికి గురై ఆదివారం ఇంటివద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు ఆసుపత్రికి తరలించేలోగా మృతిచెందాడు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య జయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణంలోని అశోక్‌రోడ్‌కు చెందిన రడం నరేష్‌గౌడ్ (30) శనివారం రాత్రి రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్సై జితేందర్ రెడ్డి తెలిపారు. భీమినికి చెందిన నరేష్ కొంత కాలంగా మంచిర్యాలలోనే ఉంటూ కూలి పని చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. నరేష్‌కు భార్య సరితరాణి, కుమారుడు హర్షత్(6), కూతురు హర్షిత (4)ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

- ముగ్గురు అనుమానితుల అరెస్టు


ఏటీఎంను పరిశీలిస్తున్న ఎస్సై అశోక్

మంచిర్యాలక్రైం: మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి ఏటీఎంలో చోరికి యత్నించిన ముగ్గురు అనుమానితులను మంచిర్యాల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఇన్‌చార్జి సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. ఏసీసీ ప్రాంతంలో హిటాచి అనే ప్రైవేటు బ్యాంకుకు చెందిన ఏటీఎంలో దొంగతనానికి యత్నించిన ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. ఏటీఎంలో సీసీ కెమెరా లేకపోవడంపై పోలీసులు సంబంధిత బ్యాంకు అధికారులను విచారించనున్నట్లు తెలిపారు. అనుమానితులకు సంబంధించి వారి ఫింగర్ ప్రింట్ సేకరించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సీఐ తెలిపారు.

పోలీసుల ఔదార్యం

- దొరికిన పర్సు బాధితురాలికి అందజేత

నిర్మల్‌రూరల్: తమకు దొరికిన పర్సును బాధితురాలికి ఇచ్చి నిర్మల్ పట్టణ పోలీసులు తమ ఔదార్యాన్ని చాటారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సునీత అనే మహిళ ఆటోలో తనపర్సు పోగొట్టుకోగా అది బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది శ్రీనివాస్, లతీఫ్, లక్ష్మీలకు దొరికింది. పర్సులో ఉన్న వివరాల ప్రకారం బాధితురాలిని పిలిపించి ఆదివారం సాయంత్రం అందజేశారు. పర్సులో మూడు గ్రాముల బంగారు ఆభరణం, ఏటీఎం కార్డు, నగదు ఉన్నాయి. ఈ సందర్భంగా సిబ్బందిని పట్టణ సీఐ జాన్‌దివాకర్, ఎస్సై కిరణ్ అభినందించారు.

మెట్లపై నుంచి పడి విద్యార్థినికి తీవ్ర గాయాలు

చెన్నూర్: పట్టణంలోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని అకాంక్ష మెట్లపై నుంచి కిందపడడంతో తలకు గాయాలు అయ్యాయి. 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. వైద్యుడు సత్యనారాయణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ముక్కు నుంచి రక్తం కారుతుండడంతో తల స్కానింగ్ చేయించి మెరుగైన వైద్య పరీక్షల కోసం వైద్యుడి సూచన మేరకు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ నాయకుడికి గాయాలు

బెజ్జూర్(సిర్పూర్): బెజ్జూర్ మండలంలోని సుష్మీర్ గ్రామానికి చెందిన బీజేపీ కుమురం భీం జిల్లా ఉపాధ్యక్షుడు కుడిమేత ముత్తయ్య మోటర్ సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం ముత్తయ్య కరీంనగర్‌కు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా అదుపు తప్పి కిందపడ్డాడు. స్థానికులు గమనించి హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు బీజేపీ సిర్పూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి సత్యనారాయణ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / ఆదిలాబాద్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

30.4°/25.6°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522





Padi-Panta

అధిక తేమతో పంటలకు చేటు

చెన్నూర్‌రూరల్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంట చేలలో నీరు నిలుస్తోంది. నీరు ఎక్కువైతే తేమతో పంటలకు నష్టం వాటిల్లనుంది. అధిక తేమతో పంటలు నష్టపోకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెన్నూర్ మండల ఏవో ప్రేమ్‌కుమార్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. వర్షాలకు పత్తి చేనులో నీరు నిలిస్తే వెంటనే చేనులో నీరు నిల్వకుండా కాలువలు తీసి చేనులో ఉన్న నీటిని బయటకు పంపించాలి. వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోవడానికి అంతర సేద్యం చేయాలి. వర్షాలు తగ్గిన వెంటనే బురద పదనులో ఎకరాకు 25 కిలోల యూరియా 10కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. అలాగే ఎకరానికి సీవోసీ మూడు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. ఒక రోజు తర్వాత స్వర్ణపాల్‌ను 1కిలో తీసుకొని 150 లీటర్ల నీటికి కలిపి ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రాముల ఆక్సిక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లలో తడపాలి.



ప్రేమ్‌కుమార్, ఏవో, చెన్నూర్

జాగ్రత్తలు పాటిస్తే మేలు

మొక్కజొన్న పంట అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేసుకోవాలి. ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువును మొక్కల మొదళ్ల దగ్గర వేసుకోవాలి. కాండం తొలిచే పురుగు ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3కిలోలు ఆకు సుడుల్లో వేయాలి. పెసర, మినుము పైర్లకు అధిక తేమతో పేనుబంక, లద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మూడు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. మిరప పంటలో నీరు నిలిస్తే వెంటనే నీటిని కాలువల ద్వారా తొలగించాలి. నారుకు కుళ్లు తెగులు ఆశిస్తే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా రెండు గ్రాముల రిడోమిల్ లీటరు నీటికి కలిపి వారంలో రెండు,మూడు సార్లు పిచికారీ చేయాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే అధిక తేమ నుంచి పంటలను కాపాడుకోవచ్చు.



పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
120	140

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ)	9010204423
మంచిర్యాల సిటీ	9603505050
మంచిర్యాల క్రైం	7396097175
మంచిర్యాల అర్బన్	9866342353
మంచిర్యాల అగ్రికల్చర్	9985600781
హాజీపూర్	9849248188
శ్రీరాంపూర్	9063117769
నస్పూర్	9177778751
లక్షెట్టిపేట	9849954456
దండేపల్లి	9963306884
జన్నారం	9492132722

గణనాథుడికి ఘనమైన పూజలు



నస్పూర్: పూజల్లో పాల్గొన్న ఓసీ అధికారులు



మంచిర్యాలఅర్బన్: రెడ్డికాలనీలో అన్నదానం



జన్నారం: పూజలు చేస్తున్న వైశ్యులు



దండేపల్లి: వస్త్రధారణ చేస్తున్నమహిళలు

నస్పూర్: వినాయక నవరాత్రుల సందర్భంగా మండపాల్లో గణనాథుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు నిర్వాహకులు అన్నదానాలు చేస్తున్నారు. కృష్ణాకాలనీ శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో శ్రీరాంపూర్ ఓసీ ప్రాజెక్ట్ అధికారి కవీంద్ర, ఇందారం ఓసీ ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. సీసీసీ కార్న ర్ ఆర్కే కంప్యూటర్స్ సమీపంలోని శ్రీలక్ష్మి గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. శ్రీరాంపూర్‌లోని హిమ్మయిత్‌నగర్, ఆర్కే- 6, ఆర్కే- 8 కాలనీ, శ్రీరాంపూర్ కాలనీ, నస్పూర్ కాలనీ, షిర్కే కాలనీ, నాగార్జున కాలనీ, కృష్ణాకాలనీ, సీసీసీ టౌన్‌షిప్ గణేష్ మండపాల వద్ద అన్నదానం చేశారు.

మంచిర్యాలఅర్బన్: పట్టణంలో వినాయక మండపాల వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. పత్రాలు, నైవేద్యాలు సమర్పించి మంచి జరగాలని వేడుకున్నారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న హరిహోం గణేష్ మం డలి, రెడ్డి కాలనీ, చింతపండు వాడ, సున్నంబట్టీ ఏరియాల్లో అన్నదానం నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని బస్టాండ్, గాంధీచౌక్, మహాలక్ష్మి వాడ, గోదావరి రోడ్, బీట్‌బజార్, ఆంధ్రా కాలనీ వినాయక మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాజీ నగర్‌లోని వినాయక మండపం వద్ద అన్నదానం చేపట్టారు.



హాజీపూర్: ముల్కల్లలో పూజలు



లక్సెట్టిపేట: అన్నదానం..

దండేపల్లి: మండల వ్యాప్తంగా వినాయక మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మేదరిపేటలో ప్రతిష్ఠించిన వినాయకుడికి స్థానిక మహిళలు ఆదివారం లక్షవస్త్రధారణ చేశారు. చింతపల్లిలో చిన్నారులు మట్టిగణపతిని ప్రతిష్ఠించి భక్తిని చాటుకున్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలో ముల్కల్ల సిద్ది వినాయక గణేశ్ మండపంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ నాయికిని శంకరమ్మతో పాటు తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు కిరీటి, యువతీ, యువకులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జన్నారం: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో ఆర్యవైశ్య, వర్తక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు నిత్యన్నదాన వినాయకుడిగా పేరుగాంచాడు. వర్తక సంఘం అధ్వర్యంలో నవరాత్రులు అయ్యే వరకు మండపం వద్ద నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తి, శ్రద్ధలతో ప్రతి రోజు వినాయకుడిని పూజిస్తున్నారు. గత ఐదేళ్లుగా ఇలాగే కార్యక్రమాలు చేపడుతున్నారు.

❑ గుంతలమయంగా రోడ్డు





లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని నోములవాడ శివాలయం సమీపంలో ప్రధాన రోడ్డు గుంతలు ఏర్పడి నడవడానికి వీలులేకుండా మారింది. దీంతో ఇటువైపుగా వెళ్లే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు నిలుస్తుంది. అధికారులు పట్టించుకుని రోడ్డు బాగుచేయించాలి.

- నిరంజన్, కాలనీవాసి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

నాయీ బ్రాహ్మణ యువసేన జిల్లా అధ్యక్షుడిగా సత్యం



సత్యం

మంచిర్యాలక్రైం: నాయీ బ్రాహ్మణ యువసేన సంఘం జిల్లా అధ్యక్షుడిగా అయిరిపెల్లి సత్యం నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సత్యం పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మందపెల్లి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



సాయం చేస్తున్న ప్రేంసాగర్‌రావు

మంచిర్యాలటౌన్: పాత మంచిర్యాలలోని 27వ వార్డుకు చెందిన బర్ల బుచ్చన్నకు చెందిన 23 గొర్రెలు ఈనెల 24న కుక్కల దాడిలో చనిపోయాయి. బాధిత కుటుం బానికి మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవరావు, పెంట రమేశ్, శ్రీనివాస్, రజిత, రాజన్న, మల్లయ్య, రాజేశ్వరీ, లలిత తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పుల్వామ అమర జవాన్లకు నివాళులు



ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీసీ సంఘం నాయకులు

మంచిర్యాలక్రైం: జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామ పోలీస్ క్యాంపుపై ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్లకు బీసీ సంఘం నాయకులు నివాళులర్పించారు. పట్టణంలోని ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదులకు భారత జవాన్లు తగిన జవాబు చెబుతారన్నారు. అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. బీసీ సంఘం నాయకులు ఊటూరి శ్రీనివాస్, గుమ్ముల శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, మల్లేష్, రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీ, గణపతి పూజ



పూజలో పాల్గొన్న చిన్నారులు

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని విశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సరస్వతీ, గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు నరహరిశర్మ చిన్నారులకు గణపతి సహిత సరస్వతీ పూజ చేయించి ఆశీర్వదించారు.

విద్యార్థి వైద్య ఖర్చులకు విరాళం

దండేపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండలంలోని కాసిపేటకు చెందిన వేమునూరి అఖిల వైద్య ఖర్చులకు ఆమె చదువుతున్న వెల్గనూర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మొత్తం రూ.19,050లు విరాళాలుగా సేకరించి అందజేశారు.

20 నుంచి దసరా సెలవులు

మంచిర్యాలసిటీ: మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దసరా సెలవులను సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 4 వరకు ఇవ్వాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ కె.రవికాంత్‌రావు ఆదివారం తెలిపారు. అక్టోబర్ 9 నుంచి ఎస్–1 పరీక్ష నిర్వహించాలని పాఠశాలల యాజమాన్యాలను కోరారు. దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని, నిబంధనలు అతిక్రమించినచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

హక్కులు హరించిపోతున్నాయి

మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీఎస్ కృష్ణ

ఆదిలాబాద్: ఉమ్మడి రాష్ట్రాల్లో మానవ హక్కులు హరించుకుపోతున్నాయని మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా ఆరవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వనరుల మీద ఆదివాసులు హక్కులు కోల్పోయారని, ఓపెన్‌కాస్ట్, టైగర్ జోన్ పేరుతో అడవిలో వారి ఉనికికే ప్రమాదంగా మారిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్వేచ్ఛలేకుండా పోయిందని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కులను సైతం ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. అభివృద్ధి పేరిట విధ్వంసకరమైన పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో 144 సెక్షన్, 30 యాక్టుతో పాలన సాగుతోందన్నారు. అభివృద్ధిలో పారిశ్రామిక పెత్తనం కనిపిస్తోందన్నారు. ప్రకృతి ఒడిలో జీవిస్తూ భావితరాల కోసం ఆ వనరులను కాపాడుతున్న ఆదివాసుల జీవనం నేడు సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కనీస వసతులకు నోచుకోలేక అభివృద్ధిలో వెనుకబాటుతో పాటు, వైద్య సదుపాయం లేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. కలుషిత నీరు, అపరిశుభ్రత వాతావరణంతో ఆదివాసీ ప్రాంతాల్లో రోగాలు వ్యాపిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మానవ హక్కులు కాలరాస్తుంటే ఊరుకోమని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లేష్, ఉభయ రాష్ట్రాల కార్యదర్శి భుజంగరావు, ఉపాధ్యక్షుడు మాధవరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాలి


రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాజట్టు

ఆదిలాబాద్: జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాలని జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి బాబూరావు అన్నారు. ఆదివారం జిల్లాస్థాయి కబడ్డీ, రోల్‌స్కిప్పింగ్ క్రీడాకారుల జాబితాను కన్వీనర్ హరిచరణ్‌తో కలిసి ప్రకటించారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు కష్టపడి సాధన చేయాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న రోల్‌స్కిప్పింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రపాల్, సాయికుమార్, అమర్, సాయిలు ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన కబడ్డీ జట్టు

బాలురు: కాశీనాథ్, గబ్బర్‌సింగ్, శ్రీనివాస్, ఆకాశ్, రాకేశ్, కోటేశ్వర్, అంకుశ్, ప్రతీక్

బాలికల విభాగం : పార్వతి, రవలి, ప్రియాంక, మనీషా, సోని, జ్యోతి

రాష్ట్రస్థాయికి ఎంపికైన రోల్‌స్కిప్పింగ్ జట్టు

బాలురు: పవన్, షేక్ అక్బర్, సూర్యవంశి, నితిన్‌కుమార్, ఆకాశ్, నందు

బాలికల విభాగం: అర్పిత, అనిత, రవలి, ప్రియాంక, అవంతిక, సంగీత ఉన్నారు.

రేపు స్విమ్మింగ్ పోటీలు

మంచిర్యాలస్పోర్ట్స్: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలను మంగళవారం ఆదిలాబాద్‌లోని ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రేని రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14,17 విభాగంలో బాల,బాలికలకు పోటీలు ఉంటాయని, పోటీలో మంచిర్యాల జిల్లా క్రీడాకారులు కూడా పాల్గొనడానికి అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధ్రువీకరించిన బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో ఆదిలాబాద్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్‌కు ఉదయం పదిగంటల లోపు వివరాలను అందజేయాలని కోరారు. మిగతా వివరాల కోసం 9440764585 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

30న జోనల్‌స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

మంచిర్యాలస్పోర్ట్స్: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 30న జోనల్‌స్థాయి ఫుట్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నామని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల క్రీడాకారులు అండర్–14, 17 విభాగం విద్యార్థులు పోటీలకు అర్హులన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు 30న మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పీడీ కృష్ణకు ఉదయం 10 గంటల లోపు వివరాలు అందజేయాలని ఆయన కోరారు.



క్రీడలతో మానసికోల్లాసం

- సీఐ రాంచందర్‌రావు
- మందమర్రిలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం


మాట్లాడుతున్న సీఐ రాంచందర్‌రావు

మందమర్రి(చెన్నూర్): కబడ్డీ క్రీడతో క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు శరీరానికి ఉత్తేజం, మానసికోల్లాసం కలుగుతుందని మందమర్రి సీఐ రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రాణహిత కాలనీలో టీఆర్‌ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సిద్ధి వినాయక మండలి వారు నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను సీఐ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో కబడ్డీ క్రీడకు ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లాల క్రాంతి, యూత్ అధ్యక్షుడు బట్టు రాజ్‌కుమార్, నాయకులు తోట సురేందర్, శేఖర్‌తో పాటు కబడ్డీ క్రీడాకారుడు బిల్లా మాధవరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

రేఖానాయక్‌కు ఉమెన్ ఆఫ్ ది ఇయర్ ఎక్సలెన్స్ అవార్డు


అవార్డు అందుకుంటున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: హైదరాబాద్‌లోని ఫిలిం చాంబర్ భవనంలో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నట్లు ఆ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఉంటూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చేస్తున్న సేవలకు ఈ అవార్డును సంస్థ అందించినట్లు వారు తెలిపారు.


సైన్స్ శిక్షణకు ఎంపికైన విద్యార్థి


హెచ్‌ఎం నర్సయ్యతో విద్యార్థి కుర్సింగ విలాస్

వేమనపల్లి(బెల్లంపల్లి): వేమనపల్లి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి కుర్సింగవిలాస్‌కు అరుదైన అవకాశం దక్కింది. భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ (విజ్ఞాన్ ప్రసార్) టీఎస్ కాస్ట్ సంస్థ ద్వారా ఈనెల 18నుంచి 24 వరకు వరంగల్‌లోని రీజనల్ సైన్స్ సెంటర్‌లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసింది. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించినట్లు హెచ్‌ఎం నర్సయ్య తెలిపారు. శిక్షణలో రాకెట్ ప్రయోగంపై ఇస్రో శాస్త్రవేత్త ప్రసాద్, పవన విద్యుత్, కంప్యూటర్ టెక్నాలజీపై పలువురు నిపుణులు అవగాహన కల్పించారు.

అటవీశాఖ ఉద్యోగాలపై అవగాహన సదస్సులు

ఆదిలాబాద్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు టీఎస్‌బీసీఈఎస్‌బీ, శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 28న అటవీ శాఖ ఉద్యోగాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆదిలాబాద్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ సెంటర్‌లో, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్మల్‌లోని నందన డిగ్రీ కళాశాలలో, 30న కుమురంభీం, మంచిర్యాల జిల్లాల్లో అవగాహన సదస్సులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాల కోసం 08732– 221280, 9949684959 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

ఆయకట్టు : 40 వేల ఎకరాలు

ప్రయోజనం పొందే మండలాలు : 4 (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : 197 కి.మీ.

ఎడమ కాలువ పొడవు : 24.15 కి.మీ

ప్రధాన కాలువ పొడవు : 24.10 కి.మీ

ప్రాజెక్టు విహారి



పడావు నేలల్లో..
సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్‌కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



మూడో 'సారి'.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు

ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.


"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."



మూడో విడతలో ఇప్పటివరకు నాటిన మొక్కల శాతం | మొత్తం 31 జిల్లాల్లో నాటాల్సిన మొక్కల శాతం



13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47


అమ్మ భాషను బతికించుకుందాం

రేపు తెలుగు భాష దినోత్సవం



భైంసా(ముథోల్): తెలుగు నుడికారంలో, పలుకుబడుల్లో జాతీయాల్లో ఎంతో మమకారం ఉంది. తెలుగు భాష తియ్యని పదాలతో భాషిస్తోంది. తెలుగుభాషలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తే భాషపై మమకారం పెరుగుతుంది. అమ్మ అనే మాటల్లో ఉన్న ఆప్యాయత అనురాగం.. మమ్మీ డాడీ అనే ఆంగ్ల పదాల్లో లేదు. ఆంగ్ల భాష వ్యామోహంలో చిక్కుకుపోయి అమ్మభాష చిన్నబోతోంది. మన దేశంలోని కన్నాడీగులు, తమిళులు, బెంగాలీ, మరాఠీ ప్రజల్లో ఉన్న భాష అభిమానం తెలుగువారిలో కొరవడిందని తెలుగు భాషాభిమానులు పేర్కొంటున్నారు. తెలుగు భాషకు వెలుగు తేవాలంటే ప్రజలకు, ప్రభుత్వానికి మాతృభాషపై మమకారం పెరగాలి. దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన శ్రీకృష్ణదేవరాయుల భాషాభిమానం మనలో రావాలి. 'అన్యభాషలు నేర్చి ఆంధ్రంబురాదనుటకంటే చచ్చుటమంచిది' అని కాళోజీమాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగులో మాట్లాడేవారన్నా, తెలుగుబోధించేవారన్నా ప్రజలకు, ప్రభుత్వానికి అభిమానం కలిగినప్పుడే తెలుగు వెలుగు చూస్తుందని ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పలువురు భాషాభిమానులు అభిప్రాయపడుతున్నారు.

మాతృభాష ధ్యాస పెరగాలి



తెలుగుపై ప్రజలకు, ప్రభుత్వానికి ధ్యాస పెరగాలి. ఇద్దరి ధ్యాసలు సమాంతరంగా సాగినప్పుడే తెలుగు భాష వికాసం జరుగుతుంది. ఏ ఒక్కటి లోపించినా తెలుగుభాష పరిపూర్ణంగా అభివృద్ధి చెందదు. ప్రజల్లో కలిగిన ఆంగ్ల వ్యామోహం వల్ల తెలుగువారు నేడు సంకరభాషను మాట్లాడుతున్నారు. స్వచ్ఛమైన తెలుగును మాట్లాడి మన భాష సంస్కృతిని రక్షించుకోవాల్సిన తరుణం వచ్చింది. ఉపాధి కోసం ఆంగ్లం నేర్చినప్పటికీ తెలుగును మరిచిపోవాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరు గుర్తు చేసుకోవాలి.

- జాదవ్ పుండలిక్‌రావు,
ప్రధాన కార్యదర్శి తెలంగాణ తెలుగు కళానిలయం

పొంచి ఉన్న ముప్పను గుర్తించాలి



ప్రజలు ప్రభుత్వం తెలుగు భాషకు పొంచి ఉన్న ముప్పును గుర్తించాలి. ప్రాచీన భాష అయిన తెలుగు నేడు ఆంగ్ల వ్యామోహంతో ప్రమాదపు టంచుల్లో ఉంది. ఐక్యరాజ్య సమితి వివరాల ప్రకారం ప్రపంచంలోని అనేక భాషలతో పాటు తెలుగు కూడా అతి త్వరలో అంతరించే పరిస్థితిలో ఉందని తేటతెల్లం చేసింది. భాషాభివృద్ధికి పాటుపడుతున్న సంస్థలను ప్రభుత్వం గుర్తించి చేదోడువాదోడుగా ఉంటే భాష సంరక్షణ జరుగుతుంది. అప్పుడే పొంచి ఉన్న ముప్పు నుంచి తెలుగును రక్షించుకున్నవాళ్లమవుతాం.

- కడారి దశరథ్, తెలుగు సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి



పాలజ్‌లో కర్ర గణేషుడు

- పెరుగుతున్న కర్ర వినాయకులు
- పర్యావరణ పరిరక్షణ వైపు ప్రజల మొగ్గు
- ఆదర్శంగా నిలుస్తున్న గ్రామాలు..
- పాఠశాలల్లోనూ మట్టి గణపతుల పంపిణీ

ప్రజల్లో చైతన్యం పెరిగింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం చాలా వరకు తగ్గింది. మట్టి విగ్రహాల ఏర్పాటుకు విద్యార్థులతో ఉపాధ్యాయులు ర్యాలీలు తీయిస్తున్నారు. విద్యార్థులకు మట్టి విగ్రహాల ఏర్పాటుపై శిక్షణ ఇస్తున్నారు. దీంతో చాలా వరకు పర్యావరణానికి మేలు జరిగే ఆస్కారం ఉంది. పర్యావరణ హితాన్ని కోరుతూ నిర్మల్ జిల్లాలోని కొన్ని గ్రామాలు కర్ర వినాయకుడికి పూజలు చేస్తున్నారు. మరికొన్నిచోట్ల నిమజ్జనానికి దూరంగా ఉంటూ ఏటా విగ్రహాలకు సహజ రంగులు అద్దుతున్నారు. కర్ర వినాయకుడిని పూజిస్తూ పర్యావరణానికి మేలు చేస్తున్నారు. ఆ గ్రామాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

భైంసా(ముథోల్): ఊరూవాడా సందడిగా కనిపిస్తోంది. పల్లె, పట్టణం ఎటుచూసినా మండపాల వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భారీ ఊరేగింపులతో భక్తి శ్రద్ధలతో శుక్రవారం వినాయకుడిని ప్రతిష్ఠించారు. పవిత్రమైన ఈ కార్యక్రమం పూర్తయ్యే క్రమంలో పర్యావరణహితంపై దృష్టిసారించాలంటూ సామాజిక మాధ్యమాల్లోనూ జోరుగా ప్రచారం సాగుతోంది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్మల్ జిల్లాలోని పలు గ్రామాల్లో ప్రజలు కర్ర వినాయకులను ప్రతిష్ఠించి ప్రకృతి ప్రేమికులుగా నిలుస్తున్నారు. కర్ర వినాయకులను పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని వారు పేర్కొంటున్నారు. కర్ర వినాయకులను ప్రతిష్ఠించి పవిత్రమైన ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల అనంతరం ఆలయాల్లో విగ్రహాల్ని భద్రపరిచి మళ్లీ ఏడాదికి తీసి పూజలు చేస్తున్నారు.

పాలజ్ ప్రత్యేకం..

కుభీర్ మండలం సిర్పెల్లి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో పాలజ్‌గ్రామం ఉంది. మహారాష్ట్ర సరిహద్దు పాలజ్‌లో 1948 నుంచి కర్రగణపతిని ప్రతిష్ఠిస్తున్నారు. నిర్మల్‌కు చెందిన అప్పటి కళాకారుడు పోలకొండ గుండాజీ వర్మ కర్ర గణేషులను చెక్కారు. మహారాష్ట్రలోని బోకర్ తాలుకా పరిధిలోని పాలజ్, కిన్వట్ తాలుకా పరిధిలో గల చిక్లీ, నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్ పరిధిలోని తానూరు మండలం బోసి గ్రామంలోనూ కళాకారుడు గుండాజీ వర్మ కర్ర గణేషులను ఆకృతినిచ్చారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పాలజ్, చిక్లి గ్రామంలో ఇప్పటికీ కర్రగణేషులను ప్రతిష్ఠిస్తున్నారు.

కుభీర్‌లోనూ..



కుభీర్‌లోని విఠలేశ్వర ఆలయంలో కొలువుదీరిన అష్టసిద్ధి కర్ర వినాయకుడు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కలుషితమవుతున్నాయని కుభీర్, పార్డి(బి) గ్రామస్తులంతా సమష్టిగా నిర్ణయం తీసుకున్నారు. కుభీర్‌లోని విఠలేశ్వర ఆలయంలో గత కొన్నేళ్లుగా కర్రతో తయారుచేసిన అష్టసిద్ధి వినాయకున్ని ప్రతిష్టిస్తున్నారు. ఉత్సవాల అనంతరం కర్ర గణేషుడి విగ్రహాన్ని భద్రపరిచి ఉంచుతున్నారు. పార్డి(బి) గ్రామంలో సైతం కర్రగణేషుడిని తయారుచేసి పూజలు చేస్తున్నారు. నిర్మల్‌కు చెందిన కళాకారుడు జ్ఞానేశ్వర్ 20 రోజులపాటు కష్టపడి పెద్దమాను కర్రతో గణేషుడి విగ్రహం తయారు చేశాడు. పార్డి(బి) కర్ర గణేషుడిని ఒకే కర్రలో కిరీటం, తల, తొండం, దంతాలు, పొట్టబాగం, దోవతి పూర్తి చేశారు. పర్యావరణ హితం కోరుతూ కళాకారులు కర్ర గణేషులను తయారు చేస్తున్నారు. భైంసా మండలం మాటేగాంలోనూ ఈ ఏడాది నుంచి కర్రతో ఆకృతి కలిగి ఉన్న కొరడి గణపతిని ప్రతిష్ఠించారు.

నిర్మల్‌లో...

నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వబ్రహ్మణ కర్ర పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో కర్రగణేషున్ని ప్రతిష్ఠించారు. నిర్మల్ పట్టణానికి చెందిన కళాకారుడు వజ్రాచారి 18 రోజులు దీక్షగా కర్రగణపతి విగ్రహాన్ని తయారు చేశాడు. రెండేళ్లుగా ఇక్కడ కర్రగణేషుడికి పూజలు చేస్తున్నారు. కర్రతోనే ఇక్కడ గణపతికి రథాన్ని కూడా చెక్కారు.



భైంసాలో పూజలు అందుకుంటున్న గణపతి

విభిన్న రూపాయ..గణనా

భైంసా(ముథోల్): హిందూ పురాణాల ప్రకారం గణపతి సకల దేవతలకు అధిపతి. అన్ని పూజల ప్రారంభానికి ముందు గణపతినే పూజిస్తారు. ప్రతీ శుభకార్యాన్ని వినాయకుడి పూజతోనే ప్రారంభిస్తారు. అనాధిగా వస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. హిందూ సంప్రదాయాల్లో ఇంటిని నిర్మిస్తే ప్రధాన ద్వా రానికి గణపతిని ప్రతిష్ఠిస్తారు. ఉదయం లేవగానే నీటితో కడిగి పూజించి వెళ్తారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలోనూ ప్రధాన ద్వారంలో ఉన్న గణపతికి నమస్కరిస్తారు. తిరిగి వస్తూ మళ్లీ గణపతికి నమస్కరించాకే ఇంట్లోకి వెళ్తారు. ఏ ఆలయం నిర్మించినా ముందుగా గణపతికి పూజలు చేస్తారు. గణపతి హోమాలు జరుపుతారు. ఇలా అందరికీ గణాధిపతి అయిన స్వామివారికి ముద్గల పురాణంలో 32 స్వరూపాలను వర్ణించారు. ఈ 32 స్వరూపాల్లో 16 రూపాలు అత్యంత ప్రాశస్థ్యమైనవి.

రూపా
మండపాల్లో
డికి పురాణ
రూపాలు
గణపయ్య
రూపాల్లో
గుతుందని
పేర్కొన్న

పర్యావరణ హితం

తికి
యహో..



బైంసా మండలం మాటేగాంలో కొరడి గణపతి



పాలజ్‌లోని సత్యగణేషుడి ఆలయం

పాఠశాలల్లో..

నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో మట్టి గణేషుడిని పూజించాలంటూ సంకల్పించారు. పిల్లలతో ఉపాధ్యాయులు మట్టి ప్రతిమలను తయారు చేయించి పంపిణీ చేయించారు. పిల్లలు బడిలో తయారు చేసిన మట్టి గణపతులను ఇళ్లలో ప్రతిష్ఠించారు. వినాయకచవితి సందర్భంగా ఇళ్లలో, వీధుల్లో అధికంగా మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. అంతే కాకుండా కొన్ని స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు పర్యావరణ హితం కోరుతూ మట్టి గణపతులను తయారు చేసి జిల్లావ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేశాయి.

భోసి వినాయకుడికి భక్తుల తాకిడి



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తానూరు(ముథోల్): తానూరు మండలం భోసి గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. ఆదివారం సెలవుదినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాగణంలో హోమం నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఆలయంలో అనంత చతుర్దశి వరకు ప్రతీరోజు పురాణ ప్రవచనం నిర్వహిస్తున్నారు. గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

భక్తుల పాదయత్ర..

ఆదివారం సెలవు దినంకావడంతో బెల్‌తరోడా, బోల్సా, మహాలింగి, బామ్ని, బోంద్రట్ గ్రామాల నుంచి విద్యార్థులు, భక్తులు పాదయాత్రగా ఆలయానికి చేరుకుని గణనాథుడిని దర్శించుకున్నారు.

దర్శించుకున్న గుండాజీ కుటుంబసభ్యులు..

భోసి కర్ర వినాయకుడిని తయారుచేసిన పోలకొండ గుండాజీ కుటుంబసభ్యులు ఆదివారం నిర్మల్ నుంచి భోసి గ్రామానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గుండాజీ పెద్ద కుమార్తె అనుసూయ, కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి ప్రసాదాలను పంపిణీ చేశారు.

ధాయః

- అనేక రూపాల్లో విఘ్నేశ్వరుడు
- పురాణంలో 32 రూపాలు
- 16 రూపాలు అత్యంత ప్రాశస్త్యం

లు ఇవే..

ల్లో నేడు అనేక రూపాల్లో కనిపిస్తున్న వినాయకు
ాల్లో 32 స్వరూపాలు ఇచ్చారు. అందులో 16
అత్యంత ప్రాధాన్యం. ప్రస్తుతం కళాకారులు
ు అనేక రూపాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఈ 16
ఉన్న గణనాథులకు పూజలు చేస్తే మంచి జరు
పురాణాలు చెబుతున్నాయి. పురాణాల్లో
ూపాలు ఇవే..

1. బాల గణపతి
2. తరుణ గణపతి
3. ఉచ్చిష్ట గణపతి
4. విఘ్న గణపతి
5. మహా గణపతి
6. క్షిప్ర గణపతి
7. హేరంబ గణపతి
8. లక్ష్మీ గణపతి
9. భక్తి గణపతి
10. వీర గణపతి
11. శక్తి గణపతి
12. ద్విజ గణపతి
13. సిద్ధ గణపతి
14. నృత్య గణపతి
15. ఊర్ధ్వ గణపతి
16. విజయగణపతి

ప్రమాదాల్ని నివారిస్తే పండుగే..

- మండపాల వద్ద అప్రమత్తత అవసరం
- సొంతగా విద్యుత్ మరమ్మతులతో అనర్థాలు
- జాగ్రత్తలతో ప్రమాదాలకు దూరం



శోభాయాత్రను తిలకించేప్పుడు పొంచి ఉన్న ప్రమాదాలు

బైంసా(ముథోల్): ఉత్సవాల్లో చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే పండుగ వాతావరణం వెల్లివిరుస్తుంది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ఎంతో అప్రమత్తత అవసరం. ఏ కొద్దిగా నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుంది. మండపాల అలంకరణ నిమజ్జనం రోజున ఊరేగింపు సమయంలో అప్రమత్తంగా ఉండకపోతే అపశ్రుతులు చోటు చేసుకునే అవకాశాలుంటాయి. ఎత్తయిన విగ్రహాల ఏర్పాటుకు, నిమజ్జనానికి తరలించే క్రమంలో ప్రమాదాలు పొంచి ఉంటాయి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వేలాడే తీగలతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంది. నిర్వాహకులు అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు పొంచి ఉంటాయి. వర్షాలు, గాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ తీగలు వేలాడడం ఎర్తింగ్‌వైర్లకు సైతం విద్యుత్ సరఫరాజరిగే ఆస్కారం ఉండవచ్చు. చిన్నతప్పిదం జరిగిన అపారమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడమే మంచిది.

మా సిబ్బందిని ఆశ్రయించాలి

విద్యుత్ ప్రమాదాల నివారణకు విగ్రహ ఏర్పాటు కమిటీలు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సొంతంగా చేసుకునే పనులతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. మా సిబ్బందిని ఆశ్రయించి సేవలు వినియోగించుకోవాలి. అనుమతి లేకుండా కనెక్షన్లు తీసుకోరాదు.

- రాంబాబు, విద్యుత్ ఏడీఈ, బైంసా

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..



బైంసాలో రాత్రి సమయంలో విద్యుత్ అలంకరణల మధ్య కోలాటం వేస్తున్న మహిళలు

- వినాయక మండపాల వద్ద విద్యుత్ పనులను జాగ్రత్తగా పరిశీలించి నిర్వహించాలి. స్తంభాల లైన్ల కింద మండపాలు ఉంటే ఎప్పటికప్పుడు విద్యుత్ తీగలను పరిశీలించాలి.
- విద్యుత్ కనెక్షన్‌లు మండపాలకు తీసుకువెళ్లే సమయంలో బోర్డు, మెయిన్ స్విచ్, ఫీజు ఉపయోగించాలి.
- విద్యుత్ సరఫరాను తీసుకువెళ్లే తీగలు సాధ్యమైనంత అతుకులు లేకుండా చూడాలి. అతుకులు నీటిలో తడిసినా ప్రమాదాలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ వైర్లు అతుకులతో కూడినవి ఇన్సులేషన్‌లేని వైర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడరాదు.
- మండపాలు ఊరేగింపునకు ఉపయోగించే వైరును నాణ్యత ఉన్న కంపెనీల నుంచే ఎంపిక చేసుకోవాలి.
- అలంకరణకు వాడే లైట్లు, ఇతర లైట్ల వైరింగ్ నేల నుంచి కనీసం ఏడు అడుగుల ఎత్తులో ఉండేలా చూసుకోవాలి.
- చిన్న పిల్లలను విద్యుత్‌లైన్‌లు, స్తంభాల దగ్గరకు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మెయిన్ స్విచ్ బోర్డు వద్ద రబ్బరుమ్యాట్, అగ్నిప్రమాద నిరోధకాలు అందుబాటులో ఉంచుకోవాలి.
- నిమజ్జన శోభా యాత్రలో రద్దీ ప్రాంతాల్లో అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ దగ్గరగా ఉంటే మంచిది.

నిమజ్జన సమయంలో..

- నిమజ్జన శోభాయాత్రలో కండీషన్ ఉన్న వాహనాలనే వాడాలి.
- నిమజ్జన శోభాయాత్రకు వినియోగించే ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల టైర్లు, బ్రేకులు కండీషన్‌లో ఉన్నవే అద్దెకు తీసుకోవాలి. రద్దీ ప్రాంతంలో నడిపే సమయంలో బ్రేకు, క్లచ్ పనిచేసేలా ఉండాలి.
- నిమజ్జన శోభాయాత్ర రోజు అద్దెకు తీసుకున్న వాహానాల్లో అనుభవం ఉన్న డ్రైవర్లతోనే వాటిని నడిపేలా చూడాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్త డ్రైవర్లకు వాహనాలను అప్పగించవద్దు.
- ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టులు, చెరువులు, నదులు నీటితో నిండుగా ఉన్నాయి. వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు మండళ్ల సభ్యులు వెళ్తుంటారు. చీకటి పడే సమయానికి ముందే నిమజ్జనం జరిగేలా చూడాలి.
- చెరువులు, వాగులు, ప్రాజెక్టులు ఇలా నిమజ్జనం చేసే ప్రాంతాల్లో రాత్రి సమయంలో విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలి. విద్యుత్ వెలుగుల మధ్యే నిమజ్జనం చేసేలా చూడాలి.
- ఎక్కువ నీటిలోకి వెళ్లకుండా ఒడ్డు నుంచే నిమజ్జనం చేయాలి. కొంత మంది మండళ్ల సభ్యులు, యువకులు కేరింతలు కొడుతూ వినాయక విగ్రహాలను మోసుకుని నేరుగా నీటిలోకి వెళ్తారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాలు జరుగుతాయి. ఈత రాని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిమజ్జనం కోసం నీటిలోకి పంపించవద్దు.



బైంసాలో భారీ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం(ఫైల్)



న్యూస్ బాక్స్

ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక



దాడి రాజయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఎస్సార్పీ 1 గని ఏఐటీయూసీ ఫిట్ కమిటీని ఆదివారం యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య, బ్రాంచి సెక్రెటరీ ఎస్కే బాజీసైదా ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఫిట్ సెక్రెటరీగా దాడి రాజయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీగా గాజుల యాదగిరి, జాయింట్ సెక్రెటరీగా దాసారపు రాజయ్యలను ఎన్నుకున్నారు. తమపై నమ్మకం ఉంచి నూతన కమిటీ బాధ్యతలు అప్పగించినందుకు యూనియన్ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కష్టపడి పని చేసి యూనియన్‌ను గెలిపించుకుంటామన్నారు.

'వారసత్వం' సాధనకు ఉద్యమించాలి

- టీబీజీకేఎస్ ఓటమే లక్ష్యంగా పోరాడాలి
- డిపెండెంట్ ఉద్యోగాల సాధన జేఏసీ



మాట్లాడుతున్న డిపెండెంట్ ఉద్యోగాల సాధన జేఏసీ నాయకులు

నస్పూర్(మంచిర్యాల): సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల సాధనకు ఉద్యమించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, డిపెండెంట్ ఉద్యోగాల సాధన జేఏసీ కన్వీనర్ వొడ్నాల సతీష్ అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో డిపెండెంట్ ఉద్యోగ సాధన సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వం సాధన కోసం పోరాడుతున్న సింగరేణి కార్మిక బిడ్డల సంఘం, సింగరేణి డిపెండెంట్ యువసేన, యూత్ ఆఫ్ సింగరేణి, నల్ల బంగారం లోకం, సింగరేణి జాగృతి, కోల్‌బెల్ట్ జేఏసీ, వారసుల ఐక్యవేదిక, ఓసీ వ్యతిరేక పోరాట సమితి, సింగరేణి సన్స్ అసోసియేషన్‌లు అన్ని కలిసి డిపెండెంట్ ఉద్యోగాల సాధన జేఏసీగా ఏర్పాటైనట్లు తెలిపారు. గత సింగరేణి ఎన్నికల్లో వారసత్వ ఉద్యోగాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన టీబీజీకేఎస్ నాలుగేళ్ల కాలయాపన చేసిందని, టీబీజీకేఎస్ ఓటమే లక్ష్యం గా తమ కార్యాచరణ రూపొందించామన్నారు. కార్మికులు, కార్మిక కుటుంబాలను చైతన్య పరుస్తూ ప్రజాప్రతినిధులు, జేఏలు, సీఎండీని కలసి మద్దతు తీసుకుంటామన్నారు. అనంతరం జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల సాధన జేఏసీ కన్వీనర్‌గా వొడ్నాల సతీష్, కోకన్వీనర్లుగా జోగేందర్, ముంజ రాకేష్, రాగుల ప్రవీణ్, అంబాల రాజ్‌కుమార్, రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జన రాజ్‌కుమార్‌గౌడ్, అధికార ప్రతినిధిగా మల్లారపు రమేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా కొమ్ముల శ్రీనివాస్, ఎర్రోళ్ల నరేష్, ఎర్రబెల్లి రాజేష్, వొడ్నాల సతీష్, బాలకృష్ణలను నియమించారు.

సమస్య పరిష్కారమయ్యేనా?

- శిథిలావస్థలో సింగరేణి క్వార్టర్లు
- మూడు దశాబ్దాల క్రితం నిర్మాణం



కూలిపోయిన కంపెనీ క్వార్టర్



క్వార్టర్లు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరుతున్న స్థానికులు

తాండూర్(బెల్లంపల్లి): బెల్లంపల్లి ఏరియా మాదారం టౌన్‌షిప్‌లోని సింగరేణి క్వార్టర్ల సమస్య ఏళ్ల గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. కార్మికులు లేక క్వార్టర్లు అనేకం ఖాళీగా ఉండగా మరి కొన్ని క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. సంస్థలో ప్రస్తుతం పనిచేస్తున్న , రిటైర్డు కార్మికులకు ఆ క్వార్టర్లను కేటాయించాలని ఏళ్లుగా కోరుతున్నా యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోవడంతో క్వార్టర్ల సమస్య అపరిష్కృతంగా ఉండిపోతోంది.

మూడున్నర దశాబ్దాల క్రితం నిర్మాణం

మాదారంటౌన్‌షిప్‌లో మూడున్నర దశాబ్దాల క్రితం కార్మికుల కోసం క్వార్టర్ల నిర్మాణం చేపట్టారు. బీ, సీ, డీ,స్పెషల్ డీ టైపు క్వార్టర్ల పేరుతో మొత్తం 877 క్వార్టర్లను నిర్మించారు. భూగర్భ గనుల ఏర్పాటుతో వేలాదిమంది కార్మికులు అప్పట్లో పనిచేస్తుండడంతో కంపెనీ క్వార్టర్లకు ఎనలేని డిమాండ్ ఉండేది. కాలక్రమేణా ఎంవీకే 1, 2, 3, 5, 6, గోలేటి 1భూగర్భగనులు మూతపడటంతో కార్మికులు అనివార్యంగా ఇతర ప్రాంతాలకు బదిలీఅయ్యారు. ఈ కారణంగా కంపెనీ క్వార్టర్లు నిరుపయోగంగా ఉండిపోయాయి. సుమారు రెండు దశాబ్దాల నుంచి వందలాది క్వార్టర్లు ఖాళీగా ఉంటున్నాయి. వీటిలో పదులసంఖ్యలో ఈపాటికే శిథిలావస్థకు చేరుకోగా మరికొన్ని క్వార్టర్లు నివాస యోగ్యంగా లేకుండా ఉన్నాయి.

శిథిలావస్థకు చేరిన క్వార్టర్లలో

ఖాళీగా ఉన్న, శిథిలావస్థకు చేరిన క్వార్టర్లలో రిటైర్డు కార్మికులు, కొంతమంది కార్మికేతరులు నివాసం ఉంటున్నారు. ఉద్యోగం కోసం స్వగ్రామాలలో ఉన్న ఆస్తిపాస్తులను అమ్ముకుని కాలరీ ఏరియాకు వచ్చారు. అలాంటి వారు అనేకమంది నేడు ఉద్యోగ విరమణ చేసి స్వగ్రామాలకు వెళ్లలేక, మరోచోట ఇళ్లు నిర్మించుకోక మాదారంలోనే ఉండిపోయారు. బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికేతరులు కూడా ఇక్కడే ఉంటున్నారు. వీరికి నిలువ నీడ లేకపోవడంతో శిథిలమైన క్వార్టర్లలో తలదాచుకుంటున్నారు.

పరిశీలించిన ఎమ్మెల్యే

మాదారంలో రిటైర్డు కార్మికులు, కార్మికేతరులు ఇళ్లు లేక పడుతున్న ఇబ్బందులను ఇటీవల బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. ఖాళీ క్వార్టర్లలో ఉంటున్న ప్రజల గోడును ఆలకించి ఆ క్వార్టర్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో క్వార్టర్లలో నివాసం ఉంటున్న పేదలకు ఆశలు రేకెత్తాయి. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన క్వార్టర్లను రిటైర్డు కార్మికులు, కార్మికేతరులకు కేటాయించడమో లేదా అద్దెకు ఇవ్వడమో చేస్తే సింగరేణికి ఆదాయం రావడంతో పాటు కంపెనీ కోసం పాటు పడిన రిటైర్డు కార్మికులకు, సింగరేణిని నమ్ముకుని బతుకుదెరువు కోసం వలస వచ్చిన కార్మికేతరులకు నీడ కల్పించినట్లవుతుందని పలువురు భావిస్తున్నారు.

క్వార్టర్ల కేటాయింపునకు కృషి చేస్తా

మాదారంలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను రిటైర్డు కార్మికులు, కార్మికేతరులకు కేటాయించాలని తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నా. కనీసం అద్దె ప్రాతిపదికనైనా కేటాయించాలని యాజమాన్యంపై వొత్తిడి తీసుకొస్తా. ప్రజలు డిమాండ్ చేస్తుండడంతో యాజమాన్యం ఏదో ఒకటి తేల్చు కోవల్సిన అవసరం ఉంది.

- దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్యే, బెల్లంపల్లి

వసతిగృహాల్లో కానరాని మెనూ

- ప్రశ్నిస్తే బడితె పూజే
- ఇంటిబాట పడుతున్న విద్యార్థులు

చెన్నూర్: విద్యార్థులు బడిబాట పట్టాలనే ఉద్దేశంలో ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు భోజన వసతి సదుపాయాలు కల్పిస్తోంది. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సక్రమంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో చదుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లు, వార్డెన్‌లదే. కానీ వసతి గృహాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న రోజు వారి మెనూను అధికారులు సక్రమంగా అమలు చేయడంలేదు. దీంతో అన్నపానీయాలు సరిపోక విద్యార్థులు ఇదేమని ప్రశ్నిస్తే దండిస్తున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే వసతి గృహాల్లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఇది పరిస్థితి..

పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 1న 15 మంది విద్యార్థులు వార్డెన్ దండించాడని ఆశ్రమ పాఠశాల నుంచి వెళ్లిపోయారు. వార్డెన్ విషయాన్ని బయటికి పొక్కకుండా సదరు గ్రామాలకు వెళ్లి విద్యార్థులను ఆశ్రమ పాఠశాలకు తీసుకొని వచ్చాడు. అసలు కారణం ఏమిటంటే గత నెల 30న విద్యార్థులకు భోజనంతో పాటు కొడిగుడ్డు ఇవ్వాల్సి ఉంది. ఆ రోజు విద్యార్థుల సంఖ్యకు సరిపడా కొడిగుడ్లు లేక పోవడంతో పదోతరగతి విద్యార్థులు మాకు కొడిగుడ్లు ఎందుకు ఇవ్వరని వార్డెన్‌ను ప్రశ్నించారు. నన్నే ప్రశ్నిస్తారా? మీకు ఇండ్లలో ఇంతమంచి భోజనం దొరుకుతుందా? అంటూ తిట్ట డమే కాకుండా కొట్టాడు. దీంతో విద్యార్థులు ఆ మరునాడు ఉదయం వార్డెన్ తీరును నిరసిస్తూ ఒక లేఖ రాసి వసతిగృహం నుంచి వెళ్లిపోయారు. విద్యార్థి సంఘాల ప్రవేశంతో సమస్య సద్దుమణిగింది.



పాఠశాలలో మెనూ పరిశీలిస్తున్న ఆర్సీవో వెంకటలక్ష్మి (ఫైల్)

28 రోజులు కాకముందే...

గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై దాడి చేసిన ఘటన జరిగి 28 రోజులు కాక ముందే ఈ ఏడాది కొత్తగా ఏర్పడిన సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఈ నెల 20న ఆ పాఠశాలలో చదువుకుంటున్న 8 మంది విద్యార్థినులను పీఈటీ చితకబదింది. 21న పీఈటీని సస్పెండ్ చేయాలని విద్యార్థినులు ధర్నాకు దిగారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆర్సీవో వెంకటలక్ష్మి ఈ నెల 23న పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అందజేస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. బుధవారం మెనూ ప్రకారం మధ్యాహ్నం చికెన్ వండాల్సి ఉండగా చాలీచాలని పప్పులు సాంబారులతో భోజనం సిద్ధం చేశారు. చికెన్ ఎందుకు వండలేదని ఆర్సీవో ప్రిన్సిపాల్‌ను ప్రశ్నిస్తే చికెన్ అందుబాటులో లేదని సమాధానం చెప్పారు. ఆర్సీవో స్థాయి అధికారి పర్యటించిన రోజునే అధికారులు మెనూ పాటించడం లేదంటే ఇతర రోజుల్లో విద్యార్థులకు ఏం వండి పెడుతున్నారో చెప్పనక్కరలేదు.

భయాందోళనలో విద్యార్థులు

వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులపై వార్డెన్‌లు వరుసగా దాడులు చేస్తున్నారనే విషయాల పట్ల విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. విద్యార్థులు ప్రిన్సిపాళ్లు, వార్డెన్‌లు, ఉపాధ్యాయులంటే ముందుగానే భయపడుతుంటారు. ఆ పై చితకబాదడం లాంటి చర్యలకు పాల్పడడంతో మరింత భయానికి లోనవుతున్నారు. వసతిగృహాల్లో ప్రభుత్వం ఇస్తున్న మెనూను సక్రమంగా అమలు చేయాల్సిన అధికారులు విద్యార్థుల భోజన సదుపాల విషయంలో కక్కుర్తి పడుతున్నారనే విషయం స్పష్టమవుతోంది. వసతి గృహాల్లో జరుగుతున్న విషయాలను సైతం బయట చెప్పకుండా అధికారులు బెదిరింపులకు గురిచేస్తుండడంతో విద్యార్థులు భయాందోళనలు చెందుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాల్లో సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నాం



చెన్నూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై పీఈటీ దాడి చేసిన విషయం తెలిసి ఈ నెల 23న విచారణ జరిపాం. విద్యార్థినులకు భోజనం సరిపోలేదని ప్రశ్నిస్తే పీఈటీ వారిపై దాడి చేసినట్లు విచారణలో తేలింది. 23న మెనూ ప్రకారం మధ్యాహ్నం చికెన్ పెట్టాల్సి ఉండగా చికెన్ పెట్టకుండా మెనూ విస్మరించారు. ఈ రెండు విషయాల పట్ల ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తున్నాం

- డి.వెంకటలక్ష్మి, ఉమ్మడి జిల్లాల ఆర్సీవో, బెల్లంపల్లి

స్వచ్ఛత.. పరిశుభ్రత

సింగరేణిలో ఉద్యమంలా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం

"గాంధీజీ కలలు కన్న భారత దేశం కోసం అందరూ శ్రమించాలి. అది స్వచ్ఛత, పరిశుభ్రతతోనే సాధ్యమవుతుంది. ప్రతీ మనిషి సంవత్సరానికి వంద రోజులు, వారానికి రెండు గంటలు స్వచ్ఛ భారత్ కోసం కేటాయించాలి. పచ్చదనం, పరిశుభ్రతకు తోడ్పాటునందిస్తూ వచ్చే అక్టోబర్ 2 గాంధీజీ 150వ జయంతి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి"

- ప్రధాని నరేంద్రమోదీ

గోదావరిఖని,యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): దేశ ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్‌లో ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని సింగరేణి సంస్థ కూడా పరిశుభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. ఆగస్టు 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా ప్రతీ గని, ఓసీపీ, డిపార్ట్‌మెంట్‌లో పరిశుభ్రతను మెరుగుపరుస్తోంది.

రోజూ గంట పాటు..

సింగరేణిలో చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో రోజూ ఉదయం గంటపాటు శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ గని, డిపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్నారు. ఉదయం హాజరు పడిన తర్వాత అధికారులు, కార్మికులు, ఉద్యోగులందరు కలిసి గని, డిపార్ట్‌మెంట్, ఓసీపీల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. చెత్తను ఏరివేసి, అదే స్థలంలో మొక్కలను నాటుతున్నారు. మొక్కలను రెండేళ్ల వరకు సంరక్షించేలా అధికారులు, కార్మికులు బాధ్యత తీసుకుంటున్నారు.

అవగాహన కార్యక్రమాలు

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రజలందరికీ తెలిపేందుకు వీలుగా సింగరేణి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సేవా సమితి సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ భారత్ ఎలా ఉండాలనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలను ఏర్పాటు చేసి శుభ్రత, పరిశుభ్రత గురించి వివరించారు.



ఆర్జీ-2 ఏరియాలో గనులపై పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కార్మికులు



ఆర్జీ-1 ఏరియాలోని మేడిపల్లి ఓసీపీలో చెత్త తొలగిస్తున్న దృశ్యం

కార్మిక వాడల్లోనూ..

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని కార్మిక వాడల్లో కూడా నిర్వహించాలని కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నారు. క్వార్టర్ల పరిసరాల్లో చెత్త ఉండడం వల్ల కలిగే నష్టాలను వివరించి అప్పటికప్పుడు వారి సహకారంతో చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. క్వార్టర్ల ఏరియాలో చెత్తను కింద పడేయకుండా కుండీలను ఏర్పాటు చేశారు. కార్మిక వాడల్లో కూడా కార్మిక కుటుంబాలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత కోసమే..



కాలనీలలోని రహదారులను కంపెనీ పక్షాన శుభ్రం చేస్తుండగా...ఇంటి పరిసరాలను, గనిలో వారు పనిచేసే చోట పరిసరాలను ఎవరికి వారు శుభ్రం చేసుకునేందుకు కార్మికులకు అవగాహన కల్పిస్తున్నాం. మొక్కల పెంచడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ వాటిని విరివిగా నాటేలా చర్యలు తీసుకుంటున్నాం.

– వి.విజయ్‌పాల్‌రెడ్డి, ఆర్జీ–1 జీఎం

ప్రాధాన్యమిస్తున్నాం



స్వచ్ఛ పక్వాడకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం. కార్మిక వాడలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుంది. సంస్థ సీఎండీ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్నిగనులు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాలను చేపట్టాం. ఈ నెల 22,23వ తేదీల్లో రెండు రోజుల పాటు ఆర్జీ–2 ఏరియాలో నిర్వహించారు.

– జీఎం విజయబాబు, ఆర్జీ–2 ఏరియా

టీబీజీకేఎస్ ఎన్నికల ప్రణాళిక సిద్ధం

కోల్‌బెల్ట్ ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగింత

కొత్తగూడెం/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): అక్టోబర్ 5న సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రణాళికలను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సిద్ధం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో యూనియన్ అగ్ర నాయకులతో పాటు వివిధ ఏరియాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయా ఏరియాల ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఏరియాల వారీగా ఎన్నికల బాధ్యతలను అప్పగించారు. ఇల్లెందు, మణుగూరు ఏరియాలను ఎంపీ సీతారామ్‌నాయక్‌కు, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్‌లను ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలను బాల్కసుమన్‌కు, ఆర్జీ–1, ఆర్జీ–2, ఆర్జీ–3 ఏరియాలను ఎంపీ వివేక్‌కు అప్పగించారు. భూపాలపల్లి పసునూటి దయాకర్‌కు, గొల్లేటి ఏరియాకు ఆయా ఏరియా ప్రతినిధులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, పుట్ట మధు, నల్లాల ఓదేలు, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావు, పురాణం సతీష్, భానుప్రసాద్, నారద లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు ఆకునూరి కనరాజు, కెంగెర్ల మల్లయ్య, వెంకట్రావ్, మిరియాల రాజిరెడ్డి, సారంగపాణి, కార్యకర్తలు నాయకలు పాల్గొన్నారు.

జీకే ఓసీని సందర్శించిన

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి రక్షణ, పర్యావరణ చర్యలను వివరించిన డైరెక్టర్లు



పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులు



ఫొటో స్టాల్‌ను పరిశీలిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు

సింగరేణి (కొత్తగూడెం): ఏరియాలోని గౌతంఖని ఓపెన్ కాస్టు గనిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్రీ)కి చెందిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 13 మంది సభ్యులు ఆదివారం సందర్శించారు. జీకే ఓసీని సందర్శించేందుకు వచ్చిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, కమిటీ సభ్యులను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, ఇతర డైరెక్టర్లు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఓసీ వ్యూ పాయింట్ నుంచి ఓసీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, వెలికితీత, రవాణా తదితర విషయాలను సింగరేణి చైర్మన్, ఇతర డైరెక్టర్లు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వివరించారు. అనంతరం సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేసిన రక్షణ, ఎన్విరాల్‌మెంట్, హరిత హారానికి సంబంధించిన ఫొటోప్యూచర్స్‌ను చైర్మన్, డైరెక్టర్లు వివరించారు. వ్యూపాయింట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ సేఫ్టీ పరికరాలు, ప్లాంటేషన్, ఓబీ మిషనరీ, రెస్క్యూ మెటీరియల్‌ను బృందానికి పరిచయం చేసి, ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఓసీలలో యాజమాన్యం చేపడుతున్న పర్యావరణ చర్యలు, ఓబీలపై ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ల వివరాలను, ఇటీవల కాలంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డైరెక్టర్లు కమిటీకి వివరించారు. అనంతరం ఓబీపై ఉన్న డంప్‌యార్డ్ వద్దగల ప్లాంటేషన్‌ను కమిటీ బృందం పర్యవేక్షించింది. వెంకటేష్‌ఖని భూగర్భగనిలోకి దిగి గనిని సందర్శించి, గనిలో గల యంత్రాల వివరాలను, కార్మికుల సంక్షేమ పథకాలు, రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జె.పవిత్రన్‌కుమార్, జి.భాస్కర్‌రావు, చంద్రశేఖర్, శంకర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆర్‌డీఓ ఎం.వి.రవీంద్రనాథ్, చుంచుపల్లి తహసీల్దార్ స్వామి, డీఎస్పీ సురేందర్‌రావు, సీఐలు శ్రీనివాస్, సక్రు, సింగరేణిలోని అన్ని విభాగాల జీఎంలు, అధికారులు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు..

హైపవర్ వేతనాలు అమలు చేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కోలిండియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపై తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య వెల్లడించారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోలిండియా స్థాయిలో లక్షమంది కాంట్రాక్టు కార్మికులు అన్ని విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. వీరందరికి నేషనల్ వేజ్ బోర్డు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు కార్మికులకు వెంటనే హైపవర్ వేతనాలను అమలు చేయాలన్నారు. 2013 జనవరిలో హైకోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం యాజమాన్యం ముందుకు సాగాలన్నారు. సమానపనికి సమాన వేతనం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని కోరారు. దీని కోసం దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు గత నెల 30న కోల్‌కతా రాష్ట్రంలోని అస్సోసోల్‌లో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఎ.వెంకన్న, నరేష్, తోకల రమేష్, దుర్గయ్య, రాజనర్సు, శంకర్, నిర్మల, వాసుదేవరెడ్డి, సమ్మయ్య, సుధాకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాల సాధనలో విఫలం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణి యాజమాన్యంతో పోరాడే సత్తా ఉన్న హెచ్‌ఎంఎస్ యూనియన్‌ను గెలిపించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. ఆదివారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు. గుర్తింపు యూనియన్ వైఫల్యం మూలంగా కార్మికుల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల విషయంలో గుర్తింపు యూనియన్ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ప్రశ్నించే నాయకులు లేకపోవడంతో కనీసం స్ట్రక్చర్ సమావేశాలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

హెచ్‌ఎంఎస్ యూనియన్ పుట్టింది ఓసీపీ–3 నుంచి అన్నారు. ఈసారి ఎన్నికల సమర శంకారావం ఇక్కడి నుంచే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రాతినిధ్య సంఘంగా అన్నీ పారదర్శకంగా పనులు చేయించామన్నారు. కార్మికుల బరోసా ఉంటే మరిన్ని విజయాలు సాధిస్తామని పేర్కొన్నారు. గేట్ మీటింగ్‌లో నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, మామిడి తిరుపతి, సోమయాజులు, రామయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – అర్జున్‌రెడ్డి
మయూరి – నేనే రాజు నేనే మంత్రి
సీసీసీ...
తిరుమల(స్ర్కీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్ర్కీన్–2) –
అర్జున్‌రెడ్డి

తవ్వారు.. వదిలేశారు



కొత్తూర్ రోడ్డు వద్ద తవ్వి వదిలేయడంతో ఏర్పడిన గుంతలు



అంబేద్కర్ చౌరస్తా వద్ద గుంతలు

లక్సెట్టిపేట: మండలంలో పైపులైన్ల కోసం తవ్విన ప్రదేశంలో మరమ్మత్తులు జరపకపోవడంతో గుంతలు ఏర్పడి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీటి పైపులైన్ల కోసం ఇటీవల రోడ్డు తవ్వకాలు చేపట్టారు. పూడ్చిన తర్వాత మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. దీంతో రాకపోకలు సాగించాలంటే అవస్థలకు గురికావాల్సి వస్తుంది. కొత్తూరు గ్రామ స్టేజి వద్ద, మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి.

5న గణేష్ నిమజ్జనం



మాట్లాడుతున్న రజనీష్‌జైన్

మంచిర్యాలసిటీ: పద్మనాభ చతుర్దశిని పురస్కరించుకుని పట్టణంలో సెప్టెంబర్ 5న గణేష్ నిమజ్జనం చేసేందుకు నిర్ణయించినట్లు హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల అధ్యక్షుడు రజనీష్‌జైన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఆదివారం సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న సైనికులకు మద్దతుగా ప్రతి మండపంలో 11 దీపాలను వెలిగించాలని కోరారు. 5న కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనం శోభాయాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. పట్టణంలో ఎంపికైన ఉత్తమ మండపాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సమితి గౌరవ అధ్యక్షుడు గోలి రాముతో పాటు తోట తిరుపతి, మల్లేష్, సురేష్ బల్దువా, మధుసుదన్‌రెడ్డి, రాజ్‌కుమార్, రాజుయాదవ్, విజయ్‌కుమార్ ఉన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీఐ ప్రతాప్

జన్నారం: గ్రామాల్లో గుడుంబా తయారు చేసినా, కలప స్మగ్లింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని లక్సెట్టిపేట సీఐ ప్రతాప్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడుంబా రహిత గ్రామాల కోసం నిరంతరం కార్డన్ సెర్చ్‌లు నిర్వహించి దాడులు చేస్తున్నామని పేర్కొన్నారు. బైండోవర్ అయిన తయారీదార్లు మళ్లీ గుడుంబా కాస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. కలప స్మగ్లింగ్‌కు పాల్పడితే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలన్నారు. సమావేశంలో ఎస్సై రమేశ్ గౌడ్ ఉన్నారు.

అలరించిన కవి సమ్మేళనం



ప్రసంగిస్తున్న రాంకిషన్

మంచిర్యాలఅర్బన్: సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. 'నాగేత ప్రస్థానం' అనే అంశం పై కవి, గాయకుడు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గొల్లపల్లి రాంకిషన్ ప్రసంగించారు. తన ప్రస్థానంలో ఏపి నేపథ్యంలో గీతాలు రాశారో వివరించారు. చిన్నతనంలో తన తల్లి ద్వారా నేర్చుకున్న కథలు, పురాణాలు గేయాలతో సాహిత్యం రాసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాంకిషన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దార్ భాస్కర్‌రావు, సంస్థ గౌరవ అధ్యక్షుడు మలయశ్రీ, ప్రధాన కార్యదర్శి వామన్‌రావు, కవులు శ్రీనాథ్, బండవరం రంగనాథస్వామి, మల్లారెడ్డి, తోట సదానందం, సుజాత, వసంత, సంతోష్, ప్రభాకర్‌రాజు, జగన్‌మోహన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేయూలోనే కళాశాలలు కొనసాగించాలి

• విప్‌కు ఎంఎస్‌ఎఫ్ వినతి



విప్ ఓదేలుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లోని డిగ్రీ, పీజీ కళాశాలలను కాకతీయ యూనివర్శిటీలోనే కొనసాగించాలని ఎంఎస్‌ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలుకు వినతిపత్రం అందజేశారు. శాతవాహన యూనివర్శిటీకి అనుబంధంగా మార్చితే విద్యార్థులు నష్టపోతారని ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దాసరి విజయ్‌సాగర్ పేర్కొన్నారు. కరీంనగర్‌కు రవాణా సౌకర్యంతో పాటు శాతవాహన యూనివర్శిటీకి న్యాక్ గుర్తింపు లేదన్నారు. రెండు జిల్లాల విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా కేయూలోనే కొనసాగించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు చిట్యాల విక్రమ్, కొండ్ర ఉదయ్‌కిరణ్, పవన్, రాజేశ్, సత్యం ఉన్నారు.

ఉపాధ్యాయుల నిరసనకు మద్దతు

మంచిర్యాలస్పోర్ట్స్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న టీటీ జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసనకు మద్దతు తెలుపుతున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీనారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈవో కార్యాలయం ఎదుట చేపడుతున్న నల్లబ్యాడ్జీలతో నిర్వహిస్తున్న నిరసనలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధిపై దృష్టిపెట్టని ప్రభుత్వం

• మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు



ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రేంసాగర్‌రావు

లక్సెట్టిపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలాభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు విమర్శించారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మీవాడలో ఆదివారం ఆయన గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో డ్రైయినేజీలు, రోడ్లు కానరావడం లేదన్నారు. వర్షాకాలంలో సక్రమంగా వైద్య సేవలు అందడం లేదన్నారు. అనంతరం మహాలక్ష్మి వాడకు చెందిన కొండ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, వెంకస్వామిగౌడ్, రంజిత్, రాందేని వెంకటేశ్, రమేశ్, రాజు, సాధిక్, నారాయణ పాల్గొన్నారు.

'ప్రేంసాగర్‌రావుపై ఆరోపణలు మానుకోవాలి'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావుపై ఆరోపణలు మానుకోవాలని హాజీపూర్ మండల కాంగ్రెస్ నాయకుడు సుంకి సత్యం సూచించారు. హాజీపూర్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రేంసాగర్‌రావు భూ ఆక్రమణలు, కబ్జాలు చేస్తున్నారని టీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం తగదన్నారు. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడిపై ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. భూఆక్రమణలకు ఎమ్మెల్యే దివాకర్‌రావుకు ఎలాంటి సంబంధం లేదని ముందు నిరూపించుకోవాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రావుల లక్ష్మణ్‌బాబు, కుటుంబరావు, తోట రవి, కుమార్‌యాదవ్, బేర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరి హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి

జన్నారం: పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని మండలం విలేకరి అరికోల్ల శ్రీనివాస్‌ను హత్య చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని జన్నారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కందుల రమేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడుతూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న విలేకరులపై దారుణానికి ఒడిగట్టడం సరికాదన్నారు. పోలీసులు కఠినంగా వ్యవహరించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఫ్రెషర్స్ డే హంగామా

దండేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం పలు సినీ గీతాలకు విద్యార్థులు నృత్యాలు చేసి హంగామా చేశారు. దీంతో కళాశాల ఆవరణ సందడిగా మారింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధార్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుండ్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమౌటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special

Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
$= 63 + 98 = 161$ ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
$\therefore$Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
$\therefore 50\% \Rightarrow 141$
$\therefore 100\% \Rightarrow 141 \times 2 = 282$ ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. Req.% $= \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7+8+2+4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot


e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





మంచిర్యాల । సోమవారం । ఆగస్టు । 28 । 2017 సాక్షి

భూకబ్జాలపై విచారణ జరపాలి

- కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి
- అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్

మంచిర్యాలక్రైం: జిల్లాలో ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారాన్ని 'సాక్షి' దినపత్రిక ఆధారాలతో సహా ప్రచురిస్తోందని, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని సీపీఐ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ కబ్జాలు తేటతెల్లమైనా ప్రభుత్వం చేతులు ముడుచుకుని చోద్యం చూస్తోందని విమర్శించారు. సర్వే నెంబర్ 324లో 119 ఎకరాలుండగా అందులో నుంచి 60 ఎకరాలను ఏసీసీ కంపెనీకి అప్పగించడం జరిగిందన్నారు. మిగులు భూమి కబ్జాదారుల చేతుల్లో ఉందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు తండ్రి లక్ష్మణ్‌రావు పేరుమీద ఉన్న విషయం బట్టబయలు అయ్యిందని విమర్శించారు. తప్పును కప్పిపుచ్చుకునేందుకు రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్, అప్పటి తహసీల్దార్ చేసిన తప్పిదమని ఎమ్మెల్యే చెప్పడం, దాన్ని రెవెన్యూ అధికారులు వెబ్ పహాణిలో ఉన్న లక్ష్మన్‌రావు పేరును తొలగిస్తూ నివేదిక ఇవ్వడంపై మండిపడ్డారు.

2003లో ఆధార్ ఎక్కడిది?

2003లో చనిపోయిన వ్యక్తి పేరుమీద ఆధార్ కార్డు ఎలా తయారైందని గుండా మల్లేశ్ ప్రశ్నించారు. ఆధార్ కార్డు ప్రక్రియ 2010 తర్వాత అమలయ్యిందని పేర్కొన్నారు. అక్రమాలకు అసలు కారకులైన అధికారులను వదిలి ఉడతా భక్తిగా ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల కోసం కేటాయించిన భూ దాన్ యజ్ఞం బోర్డుకు చెందిన భూమిని కొంత మంది రాజకీయ, రియల్ మాఫియాల స్వావలంబన కోసం ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని రద్దు చేశారని పేర్కొన్నారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేన శంకర్, నాయకులు మేకల దాసు, దేవి పోచన్న, జోగుల మల్లయ్య, కుర్ర అంజి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 8.5 మి.మీ వర్షపాతం నమోదు

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో శనివారం నుంచి ఆదివారం వరకు 8.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం ఇప్పటి వరకు 796 మిల్లీమీటర్లు కాగా 503.4 మిల్లీమీటర్లు నమోదైంది. జిల్లాలో సగటున 37 శాతం లోటు నెలకొంది. మండలాల వారీగా వర్షపాతం వివరాలు ఇలా..

మండలం	వర్షపాతం నమోదు(మి.మీ)
జన్నారం	43.2
దండేపల్లి	1.53
లక్సెట్టిపేట	2.4
కాసిపేట	22.2
భీమిని	3.05
కన్నెపల్లి	0.04
వేమనపల్లి	0.07
నెన్నెల	15.85
బెల్లంపల్లి	0.25
మంచిర్యాల	4.1
నస్పూర్	0.03
జైపూర్	1.75
చెన్నూర్	32.2
కోటపల్లి	25.4

ప్రాణహితకు జలకళ



నిండుకుండలా ప్రవహిస్తోన్న ప్రాణహిత నది

కోటపల్లి(చెన్నూర్): కోటపల్లి మండలంలో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి, ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మహారాష్ట్రలోని సిరోంచ తెలంగాణలోని అర్జునగుట్ట వద్ద ప్రాణహిత నది ప్రవాహం పెరగడంతో పడవ ప్రయాణాలు నిలిపివేశారు. దీంతో అటు మహారాష్ట్రకు ఇటు తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయాయి. కోటపల్లి మండలంలోని వెంచపల్లి, అర్జునగుట్ట, రాపన్‌పల్లి వద్ద ప్రాణహిత నది ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతోంది. నది ఉప్పొంగుతుండటంతో సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నది ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల నాటు పడవలపై నదిలో ప్రవహించవద్దని అధికారులు కోరుతున్నారు.

ఎల్లంపల్లికి వరద ఉధృతి

- 145.55 మీటర్లకు చేరిన నీరు
- 13 టీఎంసీల నిల్వ సామర్థ్యం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షంతో ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు భారీగా వరద నీరు చేరుతోంది. ఆదివారం చేరిన వరద నీటితో ఎల్లంపల్లి(శ్రీపాదసాగర్) ప్రాజెక్టు నిండు కుండలా దర్శనమిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో పాటు కడెం ప్రాజెక్ట్ ద్వారా పెద్ద ఎత్తున వరద నీరు వస్తుండటంతో ఎల్లంపల్లి నిండుకుంటోంది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటి మట్టం 148 మీటర్ల క్రస్ట్ లెవెల్ కాగా ఆదివారం రాత్రి వరకు 145.56 మీటర్లకు చేరింది. 20.175 టీఎంసీల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 13.87 టీఎంసీల నీటీ నిల్వ ఉంది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 9 వేల 960 కూసెక్కులు కాగా ఇందులో 660 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. అవుట్ ఫ్లో నీరు ఎన్టీపీసీకి 242 క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్(సుజల స్రవంతి పథకం) ద్వారా గ్రేటర్ హైదరాబాద్‌కు 220 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. గేట్ల ద్వారా గోదావరిలోకి 108 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. సింగరేణికి గేట్ల ద్వారా 90 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాగా ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుండటంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు ఎల్లంపల్లి అధికారులు తెలియజేస్తున్నారు.

జాగృతి జిల్లా కో కన్వీనర్‌గా సుజాత

జన్నారం(ఖానాపూర్): తెలంగాణ జాగృతి మహిళా విభాగం మంచిర్యాల జిల్లా కో కన్వీనర్‌గా జన్నారం మండలం పొన్కల్‌కు చెందిన గుర్రం సుజాతను నియమించినట్లు జాగృతి జిల్లా కన్వీనర్ తిరుమల తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీలను నియమించారు. తెలంగాణ జాగృతి మండల మహిళా విభాగం కమిటీని నియమించారు. మండల కన్వీనర్‌గా బండ విజయలక్ష్మీ, కో కన్వీనర్లుగా నిర్మల, సంజీవరాణి, సభ్యులుగా కవిత, స్వరూప, సునితను నియమించారు. కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ జాగృతి కన్వీనర్ చందు తదితరులు పాల్గొన్నారు .



నియామక పత్రం అందజేస్తున్న జిల్లా కన్వీనర్ తిరుమల

'కేసీఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం'



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

నస్పూర్(మంచిర్యాల): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా నస్పూర్ పంచాయతీ పరిధిలోని సీసీసీ, టౌన్‌షిప్, ఆర్‌కే–5 కాలనీ, గాంధీనగర్, ప్రశాంత్‌నగర్, సుభాష్‌నగర్, లక్ష్మినగర్‌లో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీసీ ఆఫీసర్స్ క్లబ్ వెనుక గ్రౌండ్‌లో కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విస్మరించిందన్నారు. 2019లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సింగరేణి భూముల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న వారికి పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. 2012లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పట్టాలను క్రమబద్ధీకరించనున్నట్లు తెలిపారు. ఇందులో నాయకురాలు కొక్కిరాల సురేఖ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు కమలాకర్‌రావు, బాపురావు, కోండ్ర లింగయ్య, కనపర్తి విజయలక్ష్మి, రౌతు రజిత శ్రీనివాస్, సయ్యద్ ఖాసీం, బాకం నగేష్, ఖాశీద్, బి.రవి, శ్రీపతి మల్లేష్, బుద్దె రాజయ్య, సాగర్‌రావు, శబ్బుద్దీన్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానానికి టీపీయూఎస్ వ్యతిరేకం

మంచిర్యాలసిటీ: ఉపాధ్యాయ, ఉద్యోగవర్గాలకు నష్టం చేస్తున్న సీపీఎస్ విధానానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వ్యతిరేకమని సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోగుల భూమయ్య, బండిరమేష్ స్పష్టం చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు నష్టం ఎక్కువగా ఉందన్నారు. పాతపెన్షన్ విధానాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. పలు ఉపాధ్యాయ సంఘాలు వచ్చే నెల 1న చేపట్టనున్న సామూహిక సెలవు, నిరసన కార్యక్రమాలకు తమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. అదే రోజు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు, కార్యకర్తలు నల్లరిబ్బన్ ధరించి నిరసన తెలపాలన్నారు. సమావేశంలో బగ్గని రవికుమార్, ఎస్ శ్రీనివాస్‌రావు, రీలేష్ కచువాల్, పర్వతాల నర్సయ్య తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న టీపీయూఎస్ నాయకులు

బోరు చుట్టూ మురుగునీరు



బోరు చుట్టూ చేరిన మురుగునీరు

భీమారం: భీమారం మండల కేంద్రంలోని కుమ్మరివాడలో ఉన్న మంచినీటిని అందించేందుకు నిర్మించిన బోరు చుట్టూ బురద మయం అయిన ఎవరు పట్టించుకోవడం లేదు. వర్షాకాలం బురద నీరు రోడ్లపై చేరడంతో ఇబ్బందిగా మారింది.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

అంకితభావం కొరవడి..!

- సమయపాలన లేదు
- ఇష్టారాజ్యంగా వైద్య సిబ్బంది తీరు
- రోగుల అవస్థలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



సిబ్బంది లేక వెలవెలబోతున్న కుర్చీలు

జైపూర్: వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలు. సొంతంగా వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. కానీ వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. అసలే వ్యాధుల కాలం.. ఆపై రోగాల బారిన జనం. అయినా సిబ్బందిలో లేని అంకితభావం. వెరసి సర్కారు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. రోగానికి మందులు తీసుకుందామని భావించిన వారి ఆశలు అడియాశలే అయ్యాయి. రూ. లక్షల్లో వేతనాలు తీసుకుంటూ విధులకు సక్రమంగా హాజరుకాని వైద్య సిబ్బంది ఇంకా ఎప్పుడు ప్రజలకు వైద్యం అందిస్తారో చూడాల్సిందే.

ఆదివారం మండలంలోని కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం ప్రజలు వెళితే వైద్య సిబ్బంది లేకపోవడంతో ఖంగుతిన్నారు. సర్కారు దవాఖానకు ఆదివారం సెలవు ఉంటుందా అని ప్రశ్నిస్తున్నారు. వైద్య సిబ్బంది ఉదయమే విధులకు హాజరుకావాల్సి ఉన్నా మధ్యాహ్నం వరకు ఎవరూ రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమి దవాఖాన అని వాపోతున్నారు. ప్రజలకు సకాలంలో వైద్యం అందకపోవడంపై అసహ్యించుకుంటున్నారు.

అంకితభావం లేక..

ఉద్యోగుల్లో అంకితభావం కొరవడింది. రూ. వేలల్లో వేతనాలు తీసుకుంటూ సమయపాలన పాటించడం లేదు. సరికదా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాల్సి ఉన్నా రా కుండా ప్రైవేటు పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఏం చేస్తావని బెదిరింపులకు గురిచేస్తున్నారు.

ఉన్నతాధికారుల చర్యలేవి?

కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలిన్న ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నార నే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగ కొనసాగితే భవిష్యత్‌లో ఆస్పత్రికి రోగులు రావడమే మానేస్తారు. ఇక వారికి జీతాలు ఎక్కడ నుంచి ఇస్తారో వేచిచూడాల్సిందే. ప్రజల సొమ్ముతో కులుకుతూ ప్రజ లకే సేవ చేయని సిబ్బంది ఎందుకని ప్రజలు బాహా టంగానే విమర్శిస్తున్నారు.

సిబ్బందిలో మార్పు వస్తుందా?

ఇన్నాళ్లు విధులకు డుమ్మా కొట్టి జల్సాలకు అలవాటు పడిన సిబ్బందికి ఇకనైనా మార్పు వస్తుందా? ప్రజలు కట్టే పన్నులతో వేతనం తీసుకుంటున్నా వారికి సేవ చేయాలనే భావం వారిలో కపోవడం దారుణం. జిల్లా ఉన్నతాధికారులు కుందారం ఆస్పత్రి సిబ్బందిపై నిఘా వేసి వారిలో మార్పు వచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గణనాథుడికి ఘనమైన పూజలు



చెన్నూర్: పూజలు చేస్తున్న భక్తులు



చెన్నూర్‌రూరల్: అక్కెపల్లిలోని వినాయకుడు



భీమారం: విద్యుత్ వెలుగుల్లో లంబోదరుడు



జైపూర్: నిమజ్జనానికి వెళ్తున్న ఏకదంతుడు



చెన్నూర్: మార్వాడీ ధర్మశాలలో..



చెన్నూర్‌రూరల్: ముత్తరావుపల్లిలో..



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00





ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సబ్‌స్టేషన్

ప్రారంభానికి సిద్ధం

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుద్దాల గ్రామంలో సుమారు రూ.1.60 కోట్ల అంచనా వ్యయంతో 33–11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. గత ఏడాది నవంబర్ నెలలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతంగా 10 నెలల్లో పూర్తి చేశారు.

Zone Guide

దరఖాస్తులు ఆహ్వానం

జైపూర్: జైపూర్ మండల కేంద్రంలో గల నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 6వ, 7వ తరగతుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ, 7వ తరగతి ఇంగ్లిషు మీడియంలో సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థినులు విద్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మందమర్రి: విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సుల్లో ఇష్టపడి చదవాలని చదువుతోనే విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మంచిర్యాల డీసీపీ జాన్‌వేస్లీ అన్నారు. ఆదివారం పట్టణంలోని సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. స్థానిక ఎస్సై ప్రదీప్‌కుమార్, సీనియర్ పాత్రికేయులు ఎండీ మునీర్, కళాశాల డైరెక్టర్లు కుందాన్‌మల్ ఉపాధ్యాయ, ముఖేష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్‌ను ఆదరించండి

మందమర్రి: సింగరేణిలో తమ పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాసిన సంఘాలను ఎన్నికల్లో కార్మికులు తరిమికొట్టి కార్మికుల హక్కుల పరిరక్షణకు పాటుపడుతున్న హెచ్‌ఎంఎస్ సంఘాన్ని ఆదరించాలని హెచ్‌ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియా ఉపాధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, కేంద్ర కార్యదర్శి జీవన్‌జోయల్, ఎరియా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వెల్ది శ్రీనివాస్, మెటపలుకుల శ్రీనివా స్, ఎండీ అల్తాఫ్, నోముల లక్ష్మణ్, గద్దేల నారాయణ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిక

మందమర్రి: మందమర్రి ఏరియాలోని టీబీజీకేఎస్ నాయకులు ఆదివారం ఏఐటీయూసీ యూనియన్‌లో చేరారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కంది శ్రీనివాస్, బోంతు ప్రసాద్ తమ అనుచరులు అవుల రాజయ్య, చంద్రమొగిలి, నాగేశ్వర్‌రావు, ఒరుగొండ కోమురయ్యలతో పాటు పలువురు కార్మికులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో ఏఐటీయూసీ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్ర కమిటి కార్యదర్శి పి భానుదాస్, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బీమనాధుని సుదర్శన్, బి. ప్రభాకర్, అంకతి సాయిలు, సత్యనారాయణ, రాయమల్లు, సుదర్శన్‌రెడ్డి, మనోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంకరదాసమయ్య వేడుకలు

చెన్నూర్: పట్టణంలోని మేరు సంఘం భవనంలో మేర కులస్తుల ఆరాధ్యదైవం అయిన జరగిరి శంకరదాసమయ్య వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు గట్ల చందర్‌దంపతులు ఉత్సవ విగ్రహాలను సంఘ భవనం వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. శంకరదాసమయ్యకు ఘనంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేరు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామగిరి రాజబాపు, కోశాధికారి రాపర్తి ఆనంద్‌కుమార్, ముంచెర గట్టయ్య, గౌరవ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, అడుప శ్రీనివాస్, రాపర్తి శ్యాంసుందర్, పెండ్యాల శ్రీనివాస్, రాపర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



కేక్ తినిపిస్తున్న నాయకులు

మందమర్రిరూరల్: పట్టణంలోని రెండో జోన్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వొడ్నాల సతీశ్ జన్మదిన వేడుకలు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అజీమొద్దీన్ కేక్ కట్ చేసి సతీశ్‌కు తినిపించారు. అనంతరం పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్ మాట్లాడుతూ సతీశన్న మరింత బలమైన నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు జావీద్, అబీద్, గణేష్, రఫీ పాల్గొన్నారు.

భీమారం: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సతీశ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం భీమారం మండల కేంద్రంలో అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. సతీశ్ 30వ పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నూర్: పట్టణంలోని బైపాస్ రోడ్డులోని పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ సాధనబోయిన కృష్ణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గణేశ్, బతుకమ్మ నిమజ్జనాల కోసం భక్తులు, మహిళలు చెరువులోకి దిగేందుకు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. రూ. 2 లక్షల గ్రామ పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులతో ఘాట్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. వార్డు సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భీమారంలో వాహనాల తనిఖీ

భీమారం: భీమారం మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై పాడి రాజిరెడ్డి వాహనాలను తనిఖీ చేశారు. చెన్నూర్ –మంచిర్యాల, భీమారం –ఆరెపల్లి రహదారుల్లో వాహనాలను ఆపి వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించి లేని వాహనాలకు జరిమానా విధించారు.

సీపీఎస్ రద్దు కోసం వాల్‌పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

చెన్నూర్: పట్టణంలోని మండల వనరుల కేంద్రం ఎదుట ఆదివారం సెప్టెంబర్ 1న అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేయాలని వచ్చే సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడారు. సెప్టెంబర్ 1న జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు అయ్యేంత వరకు దశల వారీగా పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు రవికుమార్, పత్తి సంతోష్, పోలాస సత్యనారాయణ, జిల్లా నాయకులు పి. సంతోష్, తిరుపతి, మానాజీ, తిరుపతయ్య, మధు, మడక రవికుమార్, ఆశోక్, సిరంగి రవీందర్, ముషీర్, నజీబ్‌అలీ, వెంకటస్వామి, శ్యాం, రాజు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి రోటరీ క్లబ్ కృషి



మాట్లాడుతున్న క్లబ్ జిల్లా గవర్నర్

భీమారం: మహిళల ఆర్థికాభివృద్ధి రోటరీ క్లబ్ పాటుపాటుతుందని ఆ క్లబ్ జిల్లా గవర్నర్ అబ్రహం పేర్కొన్నారు. ఆదివారం భీమారం మండలం పోలంపల్లిలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఉన్న దగ్గర రోటరీ క్లబ్ ఉంటుందని అన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలతో పాటు ఉపాధి కల్పించే అనేక కార్యక్రమాలను అనేక సంవత్సరాలుగా చేపడుతున్నామని తెలిపారు. మంచిర్యా ల రోటరీక్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ పోలంపల్లి నుంచి భీమారం పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు నానా ఇబ్బందులు వారికి సైకిల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కోశాధికారి కుమారస్వామి, అసిస్టెంట్ గవర్నర్ చంద్రగుప్త, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా చైర్మన్ నిరంజన్, గాదాసు శ్రీనివాస్, చంద్రశేఖర్‌శెట్టి, సర్పంచ్ బొల్లం సౌమ్య పాల్గొన్నారు.

ప్రజలకు చేరవేయాలి



మాట్లాడుతున్న దీక్షితులు

చెన్నూర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు అన్నారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు చల్లా రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన బీజేపీ మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, నాయకులు రాపర్తి వెంకటేశ్వర్, రేషెల్లి మహేశ్, రమేశ్, భాస్కర్‌రెడ్డి,కొండపాక చారి, గోనె పోచిరెడ్డి, తిరుపతిరెడ్డి, పోచన్న, లస్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చెత్త తొలగించాలి



చెత్తతో నిండిన కూరగాయల మార్కెట్ ఏరియా ప్రాంతం

బెల్లంపల్లి: బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ ఏరియాలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ఆటో స్టాండ్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది. రోజుల తరబడి నుంచి చెత్తను తరలించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, కూరగాయలకు వచ్చే పుర ప్రజలు కంపుతో భరించలేకపోతున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చెత్తను సేకరించి దుర్వాసన రాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ఆటో డ్రైవర్ శ్రీనివాస్ కోరారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

ఉండ్రాళ్లయ్యా..దండాలయ్యా

- భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు
- మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



బెల్లంపల్లి: బజారు ఏరియా వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



తాండూర్: కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బెల్లంపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏకదంతుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. పట్టణంలోని వాడవాడలా ప్రతిష్ఠించిన వినాయకుడికి భక్తులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. టేకులబస్తీ వినాయకుడి వద్ద ఆదివారం హోమం నిర్వహించారు. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. భవిత డిగ్రీ కళాశాల, సుభాష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.

మండలంలోనూ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండపాల వద అన్నదానం చేపడుతున్నారు.

తాండూర్: మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాల్లో ఏకదంతుడు ప్రత్యేక పూజలందుకుంటున్నాడు. మాదారం టౌన్‌షిప్‌లో చిన్నారుల బరువుకు తగ్గట్లు చక్కెరతో తల్లిదండ్రులు తులాభారం వేయించి మొక్కులు తీర్చుకున్నారు. తాండూర్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

సోమగూడెంలో ప్రత్యేక పూజలు

కాసిపేట: మండలంలోని సోమగూడెం, కాసిపేట గ్రామాలలో వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సోమగూడెం యువజన వినాయక మండలి ఆధ్వర్యంలో భక్తులను అన్నదాన చేపట్టారు.



బెల్లంపల్లి: భవిత డిగ్రీ కళాశాల వద్ద అన్నదానం చేస్తున్న భక్తులు



కాసిపేట: సోమగూడెంలో యువజన వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం

న్యూస్ బాక్స్

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల సతీష్ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సునార్కార్ రాంబాబు మాట్లాడుతూ సతీష్ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పి.సంపత్, పట్టణ అధ్యక్షుడు బెడ్డల లక్ష్మీరాజం, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగుల మండల కమిటీ

కాసిపేట: గ్రామ పంచాయతీ ఉద్యోగుల(కారోబార్) మండల నూతన కమిటీని ఆదివారం కోనూర్‌లో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా లెక్కల శశిధర్, ఉపాధ్యక్షుడిగా గుండ గణేష్, కార్యదర్శిగా ఎడమేన శంకర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, ప్రధానకార్యదర్శి జాడి రాజేశ్వర్ పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ఉద్యమించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ సభ్యులు

బెల్లంపల్లి: మదర్‌థెరిస్సా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదల మాతృమూర్తి మదర్ థెరిస్సా సేవలను కొనియాడారు. అనంతరం మదర్‌థెరిస్సాకు నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ఎస్.నర్సింగం, రాజలింగం, రాజన్న, ప్రభాకర్, తిరుపతిరెడ్డి, కేశవ్‌రావు, నారాయణరావు, వినోద్, శ్రీనివాస్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ..

జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు అల్పాహారం, పాలు పంపిణీ చేశారు. ప్రతి ఆది వారంలాగే పాలు, బ్రెడ్, అరటి పండ్లు అందిస్తున్న జనహిత సభ్యులు ఈసారి అల్పాహారం, పాలు అందించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆడేపు సతీష్, ఇప్ప రవి, ఉపాధ్యక్షుడు లింగాల జలపతి, నాయకులు సంతోష్, విజయ్‌కుమార్, చందు, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

బెల్లంపల్లి: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నియామితులైన ఇరువురికి ఆదివారం నియామక పత్రాలు అందజేశారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భీమిని మండల అధ్యక్షుడు ఆకుల లచ్చన్న, కన్నెపల్లి మండల అధ్యక్షుడు అట్ల మల్లేష్‌కు టీపీసీసీ కార్యదర్శి సూరిబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి సిహెచ్ .శంకర్ అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎం.చిన్నరాజం, నాయకులు జావీద్‌ఖాన్, ఆర్.రాజలింగు, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00

తులాభారం.. అనుగ్రహం



పిల్లలతో చక్కెర తులాభారం వేయిస్తున్న తల్లిదండ్రులు

గణనాథుడి అనుగ్రహం పొందేందుకు నవరాత్రుల సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. చిన్నారుల బరువుకు తగ్గట్టు చక్కెరతో తల్లిదండ్రులు తులాభారం వేయించి మొక్కులు తీర్చుకుంటున్నారు. తాండూర్ మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో ఈ చిత్రాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.
- తాండూర్

Zone Guide

నేటి నుంచి గ్రామసభలు

తాండూర్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం నేటి నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు చౌటపల్లి, కొత్తపల్లి, కిష్టంపేట గ్రామాలలో, మంగళవారం తాండూర్, ద్వారకాపూర్, రేచిని, అచ్చులాపూర్‌లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. గ్రామ సభల్లో అధికారులతో పాటు బ్యాంకుల మేనేజర్లు పాల్గొంటారని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక చేపట్టి త్వరలోనే రుణాలు అందిస్తామన్నారు.

మద్యం అమ్మకాలు నియంత్రించాలి



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న పీవోడబ్ల్యూ, ప్రజాసంఘాల నాయకులు

బెల్లంపల్లి: మద్యం అమ్మకాలు నియంత్రించాలని పీవోడబ్ల్యూ నాయకులు డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు నిరసనగా పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం దుకాణాలకు అనుమతులు ఇచ్చి కుటుంబాల విధ్వంసానికి పాల్పడుతుందని ఆరోపించారు. బంగారు తెలంగాణ సాధిస్తామన్న సీఎం కేసీఆర్ మహిళల ఉసురుపోసుకుంటున్నాడని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలు పట్టించుకోకుండా మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. ఆందోళనలో పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా కార్యదర్శి మంగ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు టి.పాపారావు, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.మల్లేష్, నాయకులు క్రిష్ణవేణి, శకుంతల, బుచ్చమ్మ, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ

వేమనపల్లి: నీల్వాయి గ్రామాన్ని సంపూర్ణ బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ నిర్మాణాలు పూర్తి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్ సంతోష్ కుమార్ సూచించారు. గ్రామంలో సుమారు 60 మరుగుదొడ్ల నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకుని స్వచ్ఛమిషన్ కార్యక్రమానికి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికా తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ జరీనాసాబీర్, ఏపీవో సత్యప్రసాద్, టీఏలు సమ్మిరెడ్డి, మధూకర్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో భారీ వర్షం

జలమయమైన వీధులు
ఇళ్లలోకి వరదనీరు



బూడిదగడ్డ బస్తీ వీధిలో చేరిన వరద నీరు



బూడిదగడ్డలోని ఓ వీధిని ముంచెత్తిన వర్షపు నీరు



ఇంట్లోకి నీరు రాకుండా అడ్డుగా సిమెంట్ బస్తాలు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ఆదివారం భారీ వర్షం కురిసింది. వర్షానికి అనేక బస్తీల వీధులు జలమయమయ్యాయి. మున్సిపాలిటీలోని బెల్లంపల్లి బస్తీ, భూడిదగడ్డ, గోల్‌బంగ్లా, హన్మాన్ బస్తీ, ఇందిరమ్మ కాలనీ, పెద్దనపల్లి, బాబుక్యాంపు తదితర ప్రాంతాలలో వీధులు వర్షపు నీటితో నిండాయి. భూడిదగడ్డ బస్తీని నీళ్లు ముంచెత్తాయి. ఇంట్లో చేరిన నీటిని తోడి పారేయడానికి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. వర్షానికి ఇళ్లలో నుంచి బయటకు రాలేకపోయారు.

నేతకాని కులస్తుల జెండావిష్కరణ



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హైకోర్టు పీపీ, నాయకులు

బెల్లంపల్లి: మండలంలోని బట్వాన్‌పల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ నేతకాని ఇన్కర్ మహార్ సంఘం జెండావిష్కరణ జరిగింది. ఆ సంఘం రాష్ట్ర నాయకుడు, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రత్నం రాజేశ్, నేతకాని కులస్తులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జె.నర్సయ్య పతాకావిష్కరణ చేశారు. నాయకులు మాట్లాడుతూ సంఘ నిర్మాణం, బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంతకుముందు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రాజం, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, నాయకులు హరికృష్ణ, చక్రవర్తి, రవీందర్, సర్పంచ్ దుర్గం రాజేశ్వర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను ప్రభుత్వం ఆదుకోవాలి

బెల్లంపల్లి: అరవై ఏళ్ల పైబడిన వయో వృద్ధులను రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన వయోవృద్ధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయోవృద్ధుల కోసం డే- కేర్ సెంటర్లను, వృద్ధుల సంఘాలను, వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని, వృద్ధులకు ప్రత్యేకంగా బ్యాంకులు, ప్రభుత్వాస్పత్రులు, రైల్వే స్టేషన్, పోస్టాఫీసులలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలని కోరారు.

సమావేశంలో తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటయ్య, వయోవృద్ధుల సంఘం నాయకులు సత్యనారాయణ, పోశన్న, పోతరాజు, బొంద్యాలు, ఆదినారాయణ, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలి

అంశం : వినాయక నవరాత్రులు- శాంతిభద్రతలు
సతీష్, ఎస్సై, కాసిపేట



కాసిపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై సతీష్ హెచ్చరించారు. ఉత్సవాల నేపథ్యంలో తీసుకుంటున్న శాంతిభద్రతలపై 'సాక్షి' ఆయనను పలకరించింది.

సాక్షి: మండపాలను తనిఖీ చేస్తున్నారా.?

ఎస్సై: మండలంలోని అన్ని వినాయక మండపాలను పరిశీలిస్తున్నాం. పోలీస్ సిబ్బంది తనిఖీ చేస్తున్నారు. నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నాం.

సాక్షి: డీజేలకు అనుమతి ఇచ్చారా.?

ఎస్సై: మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతి లేదు. డీజేలు ఏర్పాటు చేసినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు.

సాక్షి: శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు.?

ఎస్సై: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ చేపడుతున్నాం. గ్రామాల కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.

సాక్షి: హరితహారం ఎలా ఉంది.?

ఎస్సై: హరితహారంలో పోలీస్ సిబ్బంది ఇష్టంతో పాల్గొంటున్నారు. వారి గ్రామాల్లో వీడీసీల ఆధ్వర్యంలో మొక్కలు నాటిస్తున్నాం. మొక్కలు పంపిణీ చేస్తున్నాం. మా శాఖ తరుపున నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేస్తాం.


అమ్మ భాషను బతికించుకుందాం

రేపు తెలుగు భాష దినోత్సవం



భైంసా(ముథోల్): తెలుగు నుడికారంలో, పలుకుబడుల్లో జాతీయాల్లో ఎంతో మమకారం ఉంది. తెలుగు భాష తియ్యని పదాలతో భాషిస్తోంది. తెలుగుభాషలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తే భాషపై మమకారం పెరుగుతుంది. అమ్మ అనే మాటల్లో ఉన్న ఆప్యాయత అనురాగం.. మమ్మీ డాడీ అనే ఆంగ్ల పదాల్లో లేదు. ఆంగ్ల భాష వ్యామోహంలో చిక్కుకుపోయి అమ్మభాష చిన్న బోతోంది. మన దేశంలోని కన్నాడీగులు, తమిళులు, బెంగాలీ, మరాఠీ ప్రజల్లో ఉన్న భాష అభిమానం తెలుగువారిలో కొరవ డిందని తెలుగు భాషాభిమానులు పేర్కొంటున్నారు. తెలుగు భాషకు వెలుగు తేవాలంటే ప్రజలకు, ప్రభుత్వానికి మాతృభాషపై మమకారం పెరగాలి. దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన శ్రీకృష్ణదేవరాయల భాషాభిమానం మనలో రావాలి. 'అన్యభాషలు నేర్చి ఆంధ్రంబురాదనుటకంటే చచ్చుటమంచిది' అని కాళోజీమాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగులో మాట్లాడేవారన్నా, తెలుగుబోధించేవారన్నా ప్రజలకు, ప్రభుత్వానికి అభిమానం కలిగినప్పుడే తెలుగు వెలుగు చూస్తుందని ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పలువురు భాషాభిమానులు అభిప్రాయపడుతున్నారు.

మాతృభాష ధ్యాస పెరగాలి



తెలుగుపై ప్రజలకు, ప్రభుత్వానికి ధ్యాస పెరగాలి. ఇద్దరి ధ్యాసలు సమాంతరంగా సాగినప్పుడే తెలుగు భాష వికాసం జరుగుతుంది. ఏ ఒక్కటి లోపించినా తెలుగుభాష పరిపూర్ణంగా అభివృద్ధి చెందదు. ప్రజల్లో కలిగిన ఆంగ్ల వ్యామోహం వల్ల తెలుగువారు నేడు సంకరభాషను మాట్లాడుతున్నారు. స్వచ్ఛమైన తెలుగును మాట్లాడి మన భాష సంస్కృతిని రక్షించుకోవాల్సిన తరుణం వచ్చింది. ఉపాధి కోసం ఆంగ్లం నేర్చినప్పటికీ తెలుగును మరిచిపోవాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరు గుర్తు చేసుకోవాలి.

– జాదవ్ పుండలిక్‌రావు,
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ తెలుగు కళానిలయం

పొంచి ఉన్న ముప్పును గుర్తించాలి



ప్రజలు ప్రభుత్వం తెలుగు భాషకు పొంచి ఉన్న ముప్పును గుర్తించాలి. ప్రాచీన భాష అయిన తెలుగు నేడు ఆంగ్ల వ్యామోహంతో ప్రమాదపు టంచుల్లో ఉంది. ఐక్యరాజ్య సమితి వివరాల ప్రకారం ప్రపంచంలోని అనేక భాషలతో పాటు తెలుగు కూడా అతి త్వరలో అంతరించే పరిస్థితిలో ఉందని తేటతెల్లం చేసింది. భాషాభివృద్ధికి పాటుపడుతున్న సంస్థలను ప్రభుత్వం గుర్తించి చేదోడువాదోడుగా ఉంటే భాష సంరక్షణ జరుగుతుంది. అప్పుడే పొంచి ఉన్న ముప్పు నుంచి తెలుగును రక్షించుకున్నవాళ్లమవుతాం.

– కడారి దశరథ్, తెలుగు సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి

పర్యావరణ హితం

కర్రగణపతికి జయహో..

- పెరుగుతున్న కర్ర వినాయకులు
- పర్యావరణ పరిరక్షణ వైపు ప్రజల మొగ్గు
- ఆదర్శంగా నిలుస్తున్న గ్రామాలు..
- పాఠశాలల్లోనూ మట్టి గణపతుల పంపిణీ

ప్రజల్లో చైతన్యం పెరిగింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం చాలా వరకు తగ్గింది. మట్టి విగ్రహాల ఏర్పాటుకు విద్యార్థులతో ఉపాధ్యాయులు ర్యాలీలు తీయిస్తున్నారు. విద్యార్థులకు మట్టి విగ్రహాల ఏర్పాటుపై శిక్షణ ఇస్తున్నారు. దీంతో చాలా వరకు పర్యావరణానికి మేలు జరిగే ఆస్కారం ఉంది. పర్యావరణ హితాన్ని కోరుతూ నిర్మల్ జిల్లాలోని కొన్ని గ్రామాలు కర్ర వినాయకుడికి పూజలు చేస్తున్నారు. మరికొన్నిచోట్ల నిమజ్జనానికి దూరంగా ఉంటూ ఏటా విగ్రహాలకు సహజ రంగులు అద్దుతున్నారు. కర్ర వినాయకుడిని పూజిస్తూ పర్యావరణానికి మేలు చేస్తున్నారు. ఆ గ్రామాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..


పాలజ్‌లో కర్ర గణేషుడు


భైంసా మండలం మాటేగాంలో కొరడి గణపతి


పాలజ్‌లోని సత్యగణేషుడి ఆలయం

భైంసా(ముథోల్): ఊరూవాడా సందడిగా కనిపిస్తోంది. పల్లె, పట్టణం ఎటుచూసినా మండపాల వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భారీ ఊరేగింపులతో భక్తి శ్రద్ధలతో శుక్రవారం వినాయకుడిని ప్రతిష్ఠించారు. పవిత్రమైన ఈ కార్యక్రమం పూర్తయ్యే క్రమంలో పర్యావరణహితంపై దృష్టిసారించాలంటూ సామాజిక మాధ్యమాల్లోనూ జోరుగా ప్రచారం సాగుతోంది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్మల్ జిల్లాలోని పలు గ్రామాల్లో ప్రజలు కర్ర వినాయకులను ప్రతిష్ఠించి ప్రకృతి ప్రేమికులుగా నిలుస్తున్నారు. కర్ర వినాయకులను పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని వారు పేర్కొంటున్నారు. కర్ర వినాయకులను ప్రతిష్ఠించి పవిత్రమైన ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల అనంతరం ఆలయాల్లో విగ్రహాల్ని భద్రపరిచి మళ్లీ ఏడాదికి తీసి పూజలు చేస్తున్నారు.

పాలజ్ ప్రత్యేకం..

కుభీర్ మండలం సిర్పెల్లి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో పాలజ్‌గ్రామం ఉంది. మహారాష్ట్ర సరిహద్దు పాలజ్‌లో 1948 నుంచి కర్రగణపతిని ప్రతిష్ఠిస్తున్నారు. నిర్మల్‌కు చెందిన అప్పటి కళాకారుడు పోలకొండ గుండాజీ వర్మ కర్ర గణేషులను చెక్కారు. మహారాష్ట్రలోని బోకర్ తాలుకా పరిధిలోని పాలజ్, కిన్వట్ తాలుకా పరిధిలో గల చిక్లీ, నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్ పరిధిలోని తానూరు మండలం బోసి గ్రామంలోనూ కళాకారుడు గుండాజీ వర్మ కర్ర గణేషులను ఆకృతినిచ్చారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పాలజ్, చిక్లి గ్రామంలో ఇప్పటికీ కర్రగణేషులను ప్రతిష్ఠిస్తున్నారు.

కుభీర్‌లోనూ..


కుభీర్‌లోని విఠలేశ్వర ఆలయంలో కొలువుదీరిన అష్టసిద్ధి కర్ర వినాయకుడు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కలుషితమవుతున్నాయని కుభీర్, పార్డి(బి) గ్రామస్తులంతా సమష్టిగా నిర్ణయం తీసుకున్నారు. కుభీర్‌లోని విఠలేశ్వర ఆలయంలో గత కొన్నేళ్లుగా కర్రతో తయారుచేసిన అష్టసిద్ధి వినాయకున్ని ప్రతిష్ఠిస్తున్నారు. ఉత్సవాల అనంతరం కర్ర గణేషుడి విగ్రహాన్ని భద్రపరిచి ఉంచుతున్నారు. పార్డి(బి) గ్రామంలో సైతం కర్రగణేషుడిని తయారుచేసి పూజలు చేస్తున్నారు. నిర్మల్‌కు చెందిన కళాకారుడు జ్ఞానేశ్వర్ 20 రోజులపాటు కష్టపడి పెద్దమాను కర్రతో గణేషుడి విగ్రహం తయారు చేశాడు. పార్డి(బి) కర్ర గణేషుడిని ఒకే కర్రలో కిరీటం, తల, తొండం, దంతాలు, పొట్టబాగం, దోవతి పూర్తి చేశారు. పర్యావరణ హితం కోరుతూ కళాకారులు కర్ర గణేషులను తయారు చేస్తున్నారు. భైంసా మండలం మాటేగాంలోనూ ఈ ఏడాది నుంచి కర్రతో ఆకృతి కలిగి ఉన్న కొరడి గణపతిని ప్రతిష్ఠించారు.

నిర్మల్‌లో...

నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వబ్రహ్మణ కర్ర పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో కర్రగణేషున్ని ప్రతిష్ఠించారు. నిర్మల్ పట్టణానికి చెందిన కళాకారుడు వజ్రాచారి 18 రోజులు దీక్షగా కర్రగణపతి విగ్రహాన్ని తయారు చేశాడు. రెండేళ్లుగా ఇక్కడ కర్రగణేషుడికి పూజలు చేస్తున్నారు. కర్రతోనే ఇక్కడ గణపతికి రథాన్ని కూడా చెక్కారు.

పాఠశాలల్లో..

నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో మట్టి గణేషుడిని పూజించాలంటూ సంకల్పించారు. పిల్లలతో ఉపాధ్యాయులు మట్టి ప్రతిమలను తయారు చేయించి పంపిణీ చేయించారు. పిల్లలు బడిలో తయారు చేసిన మట్టి గణపతులను ఇళ్లలో ప్రతిష్ఠించారు. వినాయకచవితి సందర్భంగా ఇళ్లలో, వీధుల్లో అధికంగా మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. అంతే కాకుండా కొన్ని స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు పర్యావరణ హితం కోరుతూ మట్టి గణపతులను తయారు చేసి జిల్లావ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేశాయి.

భోసి వినాయకుడికి భక్తుల తాకిడి


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తానూరు(ముథోల్): తానూరు మండలం భోసి గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. ఆదివారం సెలవుదినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాగణంలో హోమం నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఆలయంలో అనంత చతుర్దశి వరకు ప్రతీరోజు పురాణ ప్రవచనం నిర్వహిస్తున్నారు. గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

భక్తుల పాదయాత్ర..


ఆదివారం సెలవు దినంకావడంతో బెల్‌తరోడా, బోల్సా, మహాలింగి, బామ్ని, బోంద్రట్ గ్రామాల నుంచి విద్యార్థులు, భక్తులు పాదయాత్రగా ఆలయానికి చేరుకుని గణనాథుడిని దర్శించుకున్నారు.

దర్శించుకున్న గుండాజీ కుటుంబసభ్యులు..

భోసి కర్ర వినాయకుడిని తయారుచేసిన పోలకొండ గుండాజీ కుటుంబసభ్యులు ఆదివారం నిర్మల్ నుంచి భోసి గ్రామానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గుండాజీ పెద్ద కుమార్తె అనుసూయ, కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి ప్రసాదాలను పంపిణీ చేశారు.

విభిన్న రూపాయ..గణనాథాయః

- అనేక రూపాల్లో విఘ్నేశ్వరుడు
- పురాణంలో 32 రూపాలు
- 16 రూపాలు అత్యంత ప్రాశస్త్యం


భైంసాలో పూజలు అందుకుంటున్న గణపతి

భైంసా(ముథోల్): హిందూ పురాణాల ప్రకారం గణపతి సకల దేవతలకు అధిపతి. అన్ని పూజల ప్రారంభానికి ముందు గణపతినే పూజిస్తారు. ప్రతీ శుభకార్యాన్ని వినాయకుడి పూజతోనే ప్రారంభిస్తారు. అనాధిగా వస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. హిందూ సంప్రదాయాల్లో ఇంటిని నిర్మిస్తే ప్రధాన ద్వా రానికి గణపతిని ప్రతిష్ఠిస్తారు. ఉదయం లేవగానే నీటితో కడిగి పూజించి వెళ్తారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలోనూ ప్రధాన ద్వారంలో ఉన్న గణపతికి నమస్కరిస్తారు. తిరిగి వస్తూ మళ్లీ గణపతికి నమస్కరించాకే ఇంట్లోకి వెళ్తారు. ఏ ఆలయం నిర్మించినా ముందుగా గణపతికి పూజలు చేస్తారు. గణపతి హోమాలు జరుపుతారు. ఇలా అందరికీ గణాధిపతి అయిన స్వామివారికి ముద్గల పురాణంలో 32 స్వరూపాలను వర్ణించారు. ఈ 32 స్వరూపాల్లో 16 రూపాలు అత్యంత ప్రాశస్త్యమైనవి.

రూపాలు ఇవే..

మండపాల్లో నేడు అనేక రూపాల్లో కనిపిస్తున్న వినాయకుడికి పురాణాల్లో 32 స్వరూపాలు ఇచ్చారు. అందులో 16 రూపాలు అత్యంత ప్రాధాన్యం. ప్రస్తుతం కళాకారులు గణపయ్యను అనేక రూపాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఈ 16 రూపాల్లో ఉన్న గణనాథులకు పూజలు చేస్తే మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. పురాణాల్లో పేర్కొన్న రూపాలు ఇవే..

1. బాల గణపతి
2. తరుణ గణపతి
3. ఉచ్ఛిష్ట గణపతి
4. విఘ్న గణపతి
5. మహా గణపతి
6. క్షిప్ర గణపతి
7. హేరంబ గణపతి
8. లక్ష్మీ గణపతి
9. భక్తి గణపతి
10. వీర గణపతి
11. శక్తి గణపతి
12. ద్విజ గణపతి
13. సిద్ధ గణపతి
14. నృత్య గణపతి
15. ఊర్ధ్వ గణపతి
16. విజయగణపతి

ప్రమాదాల్ని నివారిస్తే పండుగే..

- మండపాల వద్ద అప్రమత్తత అవసరం
- సొంతగా విద్యుత్ మరమ్మతులతో అనర్థాలు
- జాగ్రత్తలతో ప్రమాదాలకు దూరం


శోభాయాత్రను తిలకించేప్పుడు పొంచి ఉన్న ప్రమాదాలు

భైంసా(ముథోల్): ఉత్సవాల్లో చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే పండుగ వాతావరణం వెల్లివిరుస్తుంది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ఎంతో అప్రమత్తత అవసరం. ఏ కొద్దిగా నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుంది. మండపాల అలంకరణ నిమజ్జనం రోజున ఊరేగింపు సమయంలో అప్రమత్తంగా ఉండకపోతే అపశ్రుతులు చోటు చేసుకునే అవకాశాలుంటాయి. ఎత్తయిన విగ్రహాల ఏర్పాటుకు, నిమజ్జనానికి తరలించే క్రమంలో ప్రమాదాలు పొంచి ఉంటాయి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వేలాడే తీగలతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంది. నిర్వాహకులు అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు పొంచి ఉంటాయి. వర్షాలు, గాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ తీగలు వేలాడడం ఎర్తింగ్‌వైర్లకు సైతం విద్యుత్ సరఫరాజరిగే ఆస్కారం ఉండవచ్చు. చిన్నతప్పిదం జరిగిన అపారమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడమే మంచిది.

మా సిబ్బందిని ఆశ్రయించాలి

విద్యుత్ ప్రమాదాల నివారణకు విగ్రహ ఏర్పాటు కమిటీలు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సొంతంగా చేసుకునే పనులతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. మా సిబ్బందిని ఆశ్రయించి సేవలు వినియోగించుకోవాలి. అనుమతి లేకుండా కనెక్షన్లు తీసుకోరాదు.

– రాంబాబు,
విద్యుత్ ఏడీఈ, భైంసా

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..


భైంసాలో రాత్రి సమయంలో విద్యుత్ అలంకరణల మధ్య కోలాటం వేస్తున్న మహిళలు

- వినాయక మండపాల వద్ద విద్యుత్ పనులను జాగ్రత్తగా పరిశీలించి నిర్వహించాలి. స్తంభాల లైన్ల కింద మండపాలు ఉంటే ఎప్పటికప్పుడు విద్యుత్ తీగలను పరిశీలించాలి.
- విద్యుత్ కనెక్షన్‌లు మండపాలకు తీసుకువెళ్లే సమయంలో బోర్డు, మెయిన్ స్విచ్, ఫీజు ఉపయోగించాలి.
- విద్యుత్ సరఫరాను తీసుకువెళ్లే తీగలు సాధ్యమైనంత అతుకులు లేకుండా చూడాలి. అతుకులు నీటిలో తడిసినా ప్రమాదాలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ వైర్లు అతుకులతో కూడినవి ఇన్సులేషన్‌లేని వైర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడరాదు.
- మండపాలు ఊరేగింపునకు ఉపయోగించే వైరును నాణ్యత ఉన్న కంపెనీల నుంచే ఎంపిక చేసుకోవాలి.
- అలంకరణకు వాడే లైట్లు, ఇతర లైట్ల వైరింగ్ నేల నుంచి కనీసం ఏడు అడుగుల ఎత్తులో ఉండేలా చూసుకోవాలి.
- చిన్న పిల్లలను విద్యుత్‌లైన్‌లు, స్తంభాల దగ్గరకు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మెయిన్ స్విచ్ బోర్డు వద్ద రబ్బరుమ్యాట్, అగ్నిప్రమాద నిరోధకాలు అందుబాటులో ఉంచుకోవాలి.
- నిమజ్జన శోభా యాత్రలో రద్దీ ప్రాంతాల్లో అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ దగ్గరగా ఉంటే మంచిది.

నిమజ్జన సమయంలో..

- నిమజ్జన శోభాయాత్రలో కండీషన్ ఉన్న వాహనాలనే వాడాలి.
- నిమజ్జన శోభాయాత్రకు వినియోగించే ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల టైర్లు, బ్రేకులు కండీషన్‌లో ఉన్నవే అద్దెకు తీసుకోవాలి. రద్దీ ప్రాంతంలో నడిపే సమయంలో బ్రేకు, క్లచ్ పనిచేసేలా ఉండాలి.
- నిమజ్జన శోభాయాత్ర రోజు అద్దెకు తీసుకున్న వాహనాల్లో అనుభవం ఉన్న డ్రైవర్లతోనే వాటిని నడిపేలా చూడాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్త డ్రైవర్లకు వాహనాలను అప్పగించవద్దు.
- ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టులు, చెరువులు, నదులు నీటితో నిండుగా ఉన్నాయి. వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు మండళ్ల సభ్యులు వెళ్తుంటారు. చీకటి పడే సమయానికి ముందే నిమజ్జనం జరిగేలా చూడాలి.
- చెరువులు, వాగులు, ప్రాజెక్టులు ఇలా నిమజ్జనం చేసే ప్రాంతాల్లో రాత్రి సమయంలో విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలి. విద్యుత్ వెలుగుల మధ్యే నిమజ్జనం చేసేలా చూడాలి.
- ఎక్కువ నీటిలోకి వెళ్లకుండా ఒడ్డు నుంచే నిమజ్జనం చేయాలి. కొంత మంది మండళ్ల సభ్యులు, యువకులు కేరింతలు కొడుతూ వినాయక విగ్రహాలను మోసుకుని నేరుగా నీటిలోకి వెళ్తారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాలు జరుగుతాయి. ఈత రాని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిమజ్జనం కోసం నీటిలోకి పంపించవద్దు.


భైంసాలో భారీ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం(ఫైల్)